Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 47 పేజీలు 8 వెల : 5 శనివారం 09 ఆగష్టు 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....


మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

## పాడేరులో పెద్ద ఎత్తున గిరిజన సంక్షేమ కార్యక్రమాలు

## హాజరువుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

## గిరిజనుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## రూ.7557 కోట్లు షెడ్యూల్డ్ -ట్రైబ్ కాంపోనెంట్ కింద ఖర్చు

అమరావతి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో నూతన అధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరులో జరుగనున్న కార్యక్రమానికి హాజరు కానున్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ- కృత్రిమ మేధస్సు, ఆదివాసీల భవిష్యత్తు అనే థీమ్ తో ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ గిరిజన దినోత్సవ నిర్వహణకు పిలుపునిచ్చింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లా పాడేరులో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. పాడేరు మండలం వంజంగి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. తొలుత మోదకొండమ్మ ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం స్థానిక గిరిజన సంప్రదాయ వేడుకలకు హాజరు అవుతారు. ఆదివాసీల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాలను ముఖ్యమంత్రి స్వయంగా తెలుసుకోనున్నారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో సీఎం మాట్లాడనున్నారు. ఆ తర్వాత లగిసపల్లె వద్ద ఏర్పాటు- చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం అక్కడి నుంచే శంకుస్థాపన చేయనున్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్టులకు సంబంధించిన అంశంపై సీఎం సమక్షంలో ఎంఓయూలను కుదుర్చుకోనున్నారు. అనంతరం కొద్దిసేపు పార్టీ శ్రేణులతోనూ ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలు, ఆవాసాలను ఏజెన్సీలోని ప్రధాన కేంద్రాలు, ఇతర మైదాన ప్రాంతాలతో అనుసంధానించేలా ప్రభుత్వం రహదారుల నిర్మాణ ప్రాజెక్టుల్లో వేగం పెంచింది. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు నిర్మాణంతో పాటు- ఆదివాసీల ప్రాంతాలు, నివాసాలకు కనెక్టివిటీ- కోసం రూ. 2404 కోట్లు- ఖర్చు చేయనుంది. వచ్చే ఐదేళ్లలో 2075కు పైగా గిరిజన గ్రామాలకు, నివాసాలను రోడ్లు, వంతెనలతో అనుసంధానించాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రోడ్ల కారిడార్లను రూ.41 కోట్లతో చేపట్టనుంది. ఐటీ-డీఏ చింతూరులో కమ్యూనిటీ- హెల్త్ సెంటర్ ను 50 నుంచి 100 పడకల ఆస్పత్రికిగా మార్చడంతో పాటు- సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్ పురం, శ్రీశైలం ఐటీ-డీఏ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ- ఆస్పత్రుల నిర్మాణాల కోసం రూ.50 కోట్ల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.

# ఏపీ హైకోర్టులో నలుగురు అదనపు జడ్జిలకు పదోన్నతి



అమరావతి: ఏపీ హైకోర్టులో నలుగురు అదనపు న్యాయ మూర్తులకు పదోన్నతి లభించింది. జస్టిస్ హరనాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి, జస్టిస్ సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్‌లకు పూర్తి స్థాయి జడ్జిలుగా పదోన్నతి కల్పిస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు వెలువరించింది. ఏపీ సహా 6 రాష్ట్రాల్లోని 16 మంది హైకోర్టు జడ్జిలకు పదోన్నతి కల్పించాల్సిందిగా సుప్రీం కోర్టు కొలీజియం ఇటీవల సిఫార్సు చేసింది. అందుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో తాజాగా కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది.

# అవన్నీ చిల్లర విమర్శలు..

## పట్టించుకోను: మంత్రి నారాయణ



నెల్లూరు:వీఆర్‌సీ హైస్కూల్‌పై వైకాపా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి మంత్రి నారాయణ ఘాటుగా స్పందించారు. వైకాపావి అర్థం లేని ఆరోపణలంటూ మండిపడ్డారు. తనపై మాట్లాడేందుకు ఏమీ లేకపోవడంతో వీఆర్‌సీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాను చదివిన పాఠశాలను అభివృద్ధి చేస్తుంటే కొందరు ఓర్వలేక పోతున్నారని వైకాపా నేతలను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. పేద పిల్లలకు అన్ని సదుపాయాలతో ఉచితంగా విద్యను అందించడమే తన లక్ష్యమన్నారు. అందులో భాగంగానే నారాయణ విద్యాసంస్థలకు చెందిన మెటీరియల్ సైతం ఇచ్చామని వ్యాఖ్యానించారు. వీఆర్‌సీ హై స్కూల్‌ను చూసిన తర్వాత మంత్రి నారా లోకేశ్ మంగళగిరిలోనూ ఓ పాఠశాలను ఆధునీకరిస్తున్నారని గుర్తు చేశారు.

# పులివెందులలో ఓడిపోతామనే భయంతోనే వైకాపా డైవర్షన్ పాలిటిక్స్



అమరావతి: వైకాపా నాయకుల దౌర్జన్యాలు, బెదిరింపులు, ఘర్షణలు చూసి తన తండ్రి వైఎస్ వివేకా జయంతికి పులివెందులకు రావాలంటేనే సునీత భయపడుతోందని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. వరసగా మూడ్రోజులపాటు జరుగుతున్న దాడులన్నీ వైకాపా వారే చేసుకొని ఆ నెపాన్ని తెదేపాపై వేసి ఉంటారని సునీత ఆందోళన వ్యక్తం చేశారని చెప్పారు. దీన్ని బట్టే పులివెందులలో వైకాపా నేతల తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.



2లో..

# బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం

ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం

తన ఆరోపణలపై ఇసి ఎందుకు మౌనం

వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి

బెంగళూరు సమావేశంలో రాహుల్ తీవ్ర విమర్శలు

డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకువరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



2లో..

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

ప్రతి పథకం వెనకా కమిషన్ల బాగోతం

ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం

బిఆర్ఎస్ ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ

ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి విమర్శలు

## పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితిపై చర్చించటట్లు ప్రకటన



2లో..

# ట్రంప్ సుంకాల వడ్డింపు వేళ

ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు- తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు- పీఎంవో వెల్లడించింది.

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్

ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కెసిఆర్ ఖాతాలోకి

భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు

అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది

ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష వేసినా తక్కువే

సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు

సిబిఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్

సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్

రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు. అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు.



2లో..

# కాళేశ్వరం నివేదిక ఇవ్వండి



హైదరాబాద్:కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన పూర్తి నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. శుక్రవారం ఆయన సచివాలయానికి వెళ్లి సీఎస్ రామకృష్ణరావును కలిశారు. జస్టిస్ ఘోష్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను ఇవ్వాలని కోరుతూ.. కేసీఆర్, హరీష్ రావు పేరుతో వేర్వేరు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం వినతిపత్రాలు ఇచ్చినట్లు- రశీదులు తీసుకున్నారు. హరీశ్‌రావు విజ్ఞప్తిని పరిశీలించి చెబుతామని సీఎస్ చెప్పినట్లు- సమాచారం. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు హరీష్ రావు వెంట ఉన్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం



బెంగళూరు:ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు- ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు- నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది.

తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్‌లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిఐపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం



హనుమకొండ: గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమిషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమిషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటు-న్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు- మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు- ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు- జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది.

# ట్రంప్ సుంకాల వడ్డంపు వేళ



న్యూఢిల్లీ: ట్రంప్ సుంకాల బెదరింపుల వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు- తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు- ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది.

భారత్-రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు- తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు- పీఎంవో వెల్లడించింది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన వేళ ప్రధాని మోదీ పుతిన్‌తో సంభాషించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇకపోతే ఇదే అంశంపై చర్చించేందుకు పుతిన్‌తో భారత భద్రతా సలహాదారు అజిత్ దోబల్ ఇప్పటికే మాస్కోలో ఉన్నారు. ఆయన పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాలకు సంబంధించిన తాజా పరిస్థితులను వారు చర్చించారు.



# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

హైదరాబాద్:ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో భారత రాష్ట్ర సమితి దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. నా కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లు ట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు.



అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు.


కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు ట్యాప్ చేశారు. వారినీ విచారణకు పిలవాలి. ఎస్ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారు.నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ-ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు.

ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు- పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు- సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు- దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు- అవుతాయి. రూ. వేల కోట్లు- అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు- ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు- మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు- తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు- చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు- తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువ సార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు. టీ-బీజేపీ చీఫ్‌గా ఉన్న సమయంలో తన చుట్టూ నిఘా పెట్టారని విమర్శించారు. వావివరసలు లేకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ పాలనలో సామాన్యులు సైతం ఫోన్లు మాట్లాడ లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో భార్యాభర్తల ఫోన్ సంభాషణలూ కూడా విన్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. ఎన్నికల సమయంలో దొరికిన నగదంతా కేసీఆర్ ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ కేసును ఇంకా ఎంత కాలం సాగదీస్తారు? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటివరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్టు చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని సిట్ కార్యాలయంలో అధికారుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు.

# బిజెపితో బిఆర్‌ఎస్ పొత్తు సాధ్యమేనా?

## బిసి బిల్లుపై ఇరుపార్టీలకు కాంగ్రెస్ సవాల్

## తాజా రాజకీయాలపై సర్వత్రా ఆసక్తి




హైదరాబాద్: పదేళ్లపాటు అధికారం అనుభవించి, ఆర్థికంగా బలపడి, ఇష్టారాజ్యంగా పాలన చేసిన బిఆర్‌ఎస్‌కు ప్రస్తుత పరిస్థితులు మింగుడు పడడం లేదు. వరుసగా మూడోసారి అధికారం తమదే అనుకున్న తరుణంలో పరిస్థితులు తలకిందులు అయ్యాయి. ఈ ఉక్కపోతను కెసిఆర్ కుటంబం భరించకోలేక పోతున్నది. అందుకే తరవాత తమదే అధికారం అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సర్కార్‌ను విధానాల పరంగా కాకుండా వ్యక్తిగతంగా విమరశలకు దిగుతున్నారు. ఓ వైపు విచారణ, మరోవైపు విమర్శలు, ఇంకోవైపు కూతురు కవిత సొంత రాజకీయాలు వంటి విషయాలు కెసిఆర్‌ను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అందుకే దీనిని నుంచి బయటపడే మార్గాల గురించి ఆలోచన చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రధానంగా ఈ రెండు పార్టీల మధ్య అవగాహన ఉందన్న ప్రచారం జోరు పెంచింది. ప్రధానంగా రేవంత్ సిఎం కావడాన్ని బిఆర్‌ఎస్ తట్టుకోలేక పోతోంది.ఈ క్రమంలో దీనికి చెక్ పెట్టాలన్న ఆలోచన నుంచే బిజెపికి చేరువ కావాలన్న సూత్రం పుట్టిందన్న ప్రచారం సాగుతోంది. బిసి రిజర్వేషన్ల విషయంలో బిఆర్‌ఎస్, బిజెపి రెండూ ఒక్కటేనని కాంగ్రెస్ విమర్శిస్తోంది. బిజెపికి దగ్గర కావడానికి బిఆర్‌ఎస్ యత్నించిందని కవిత కూడా సంచలన ఆరోపణలు చేసింది. ప్రధానంగా రెండు విషయాలపై బిఆర్‌ఎస్‌లో అంతర్గతంగా చర్చ సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ బిఆర్‌ఎస్ అంటే కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు లాంటి వారి మధ్యనే అని గుర్తించాలి. ఇకపోతే ఎమ్మెల్యేల అనర్హతపై బిఆర్‌ఎస్ పట్టుబడుతోంది. మూడునెలల సమయం ఇవ్వడంతో దీనిని గట్టిగా ప్రచారం చేస్తోంది. ప్రస్తుత రాజకీయాలను మలుపు తిప్పాలన్నదే వారి ఎత్తుగడగా ఉంది. బిఆర్‌ఎస్‌కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. ఐదుగురిలో కేశవరావు జారుకుని రాజీనామా చేశారు. బిజెపికి కూడా రాజ్యసభలో బలం అవసరం. నలుగురు రావడం అంటే తక్కువేమీ కాదు. అందుకే బిఆర్‌ఎస్, బిజెపిల విలీనపై ఈ మధ్య పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. ఇందులో ప్రధానంగా బిఆర్‌ఎస్ విలీనం అయితే కెసిఆర్ కేంద్రమంత్రిగా ఢిల్లీకి వెళ్లడం.. ఒప్పందంగా ఉండొచ్చు. తదుపరి కాలంలో తెలంగాణలోనూ షిండేలను సృష్టించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అన్నది కావచ్చు. ఇవన్నీ కూడా ఊహాజనితమే అయినా ..వీటిచుట్టే ప్రచారం సాగుతోంది. బిఆర్‌ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు కలిశాక వారి బలం ఇప్పుడున్న పరిస్థితుల్లో 36కు చేరుకుంటుంది. ఓ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. వారిని కూడా వెనక్కి రప్పించడం జరగవచ్చు. లేదా కోర్టు ద్వారా ఒకరిద్దరి పై వేటు వేయించి దారికి తెచ్చుకునే ప్రయత్నాలు కూడా సాగుతున్నాయి.అందుకే తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయనే భ్రమను కలిపిస్తున్నాయి. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల మధ్య విలీన చర్చలు జరుగుతున్నాయని విస్తృత ప్రచారం ప్రారంభమయింది. గత నాలుగైదు నెలలుగా ఈ తరహా ప్రచారం అంతర్గతంగా సాగుతోంది.కానీ ఎవరూ స్పందించలేదు. ఇప్పుడు ప్రచారం మరింత ఊపందుకుంది. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఖండించారు. ఓ ట్వీట్ ద్వారా వీలైనంత బలంగా విలీనం ప్రచారం కుట్ర పూరిత ప్రచారం అన్నారు కానీ.. ఆ వాదనలో బలం ఉందని రాజకీయవర్గాలు భావించడం లేదు.

బీఆర్ఎస్ పార్టీ విలీనంపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. అందుకే ఎక్కువ మంది విలీన చర్చలు నిజమేనని అనుకుంటున్నారు. గతంలో కెటిఆర్, హరీష్ రావుల ఢిల్లీ టూర్‌పై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు వేసింది. రేవంత్ రెడ్డి అయితే పార్టీని తాకట్టు పెట్టడానికి వెళ్లారని విమర్శించారు. బీజేపీ నేతల కోసం పడిగాపులు పడుతున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు గుప్పించారు. అయితే ఈ విషయంలో బీఆర్ఎస్ వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇదే క్రమంలో సుప్రీం తీర్పుకు అనుగుణంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేయించేందుకు న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి నిప్పులేనిదే పొగరాదు. ఎక్కడో ఒకచోట ఏదో ఒక సందర్భం లేకుండా ఇలాంటి వార్తలు రావు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి పొత్తు చర్చలు జరగకపోతే.. ఈ విషయాన్ని ఖండించడానికి రెండు పార్టీలు ఎందుకు తటపటాయిస్తున్నాయన్నది రాజకీయవర్గాల నుంచి వస్తున్న మొదటి ప్రశ్న. నిర్మోహమాటంగా ఖండించడానికి బీఆర్ఎస్ ముఖ్య నేతలు సిద్దంగా లేరు. బీజేపీతో పొత్తు లేదా విలీనం అంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందించడానికి నిరాకరిస్తున్నారు. తెలంగాణ కోసం రాజీలేని పోరాటం చేస్తామని కెటిఆర్ చెబుతున్నారు. తెలంగాణ ఉన్నంతవరకు గులాబీ జెండా ఎగురుతుందన్నారు. కాంగ్రెస్‌కు బిజెపి సహకరిస్తోందని కూడా ఎదురుదాడి చేస్తున్నారు. విలీనం లేదా పొత్తు కుదిరితే బీఆర్ఎస్ పార్టీకి ఉన్న క్యాడర్ బలం..బీజేపీకి కలసి వస్తుందని.. కింది స్థాయి వరకూ పార్టీ నిర్మాణం ఏర్పడుతుందని ..ఇతర సీనియర్ నేతలు పాజిటివ్‌గా స్పందిస్తున్నారని అంటున్నారు. అయితే బీఆర్ఎస్ క్యాడర్ మాత్రం.. అలాంటి పరిస్థితి రాదని.. కేసీఆర్ తన పార్టీని ఇతర పార్టీల్లో కలిపేంత నిర్ణయం తీసుకోరని, పొత్తులకు కూడా దూమని అంటున్నారు. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

# సంపాదకీయం

## ట్రంపరితనంను ఎదురించాల్సిందే !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హద్దుమీరి ప్రవర్తిస్తున్న తీరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ దేశం ఎవరితో దోస్తానా చేయాలో..ఎవరితో వాణిజ్యం చేయాలో అన్న ఆంక్షలు విధించే హక్కు ట్రంప్‌కు ఎక్కడిదని ప్రశ్నించాలి. ఈ విషయంలో మోడీ దేశ సార్వభౌమాధికారాన్ని నిలబెట్టాలి. ట్రంప్ ఆంక్షలను అంగీకరించేది లేదని గట్టిగానే చెప్పాలి. చర్చలు జరిపేది లేదంటున్న ట్రంప్‌తో మనం కూడా అంతే మొండి వైఖరితో ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో చెప్పగలగాలి. ఒకవైపు మనపై వాణిజ్య ఆంక్షలు విధిస్తూ..మరోవైపు పాక్‌ను దువ్వుతున్న తీరు అమెరికా ద్వంద్వ నీతిని తెలియ చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ ట్రంప్ ఏ మాత్రం తగ్గేది లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఓ రకంగా విభేదాలు పొడసూపి నట్లుగానే భావించాలి. ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు భారత్‌కు పరీక్షగా మారాయి. ఈక్రమంలో మోడీ కూడా మనదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూనే ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను తమపై విధించడంతో భారత్ దీటుగా స్పందించింది. తమ దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. అవసరమైతే ఆ భారాన్ని తామే భరిస్తామని వెల్లడించింది. మరోవైపు భారత్‌పై మరిన్ని ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇక ఆయన విధించిన సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీనివల్ల అమెరికాలో కొన్నింటి ధరలు పెరగనున్నాయి. అయితే, అమెరికా అదనపు సుంకాల వల్ల రెండు దేశాల మధ్య తలెత్తిన వివాదం తాత్కాలికమేనని, త్వరలోనే సమసిపోతుందని ప్రవాస భారతీయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. చర్చలు ఫలించి త్వరలో ఒప్పందం కుదరనుందనే ఆశాభావం వ్యక్తం చేశాయి. 50 లక్షల మంది ప్రవాస భారతీయులు అమెరికా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాలను వేయడాన్ని ఇండియన్-అమెరికన్ల నేత, బైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా ఖండించారు. 'అమెరికాలో తక్కువ ధరలకు లభించే 50శాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తోంది. ఈ సుంకాలు వాటి ధరలను పెంచుతాయి. దీనివల్ల అమెరికాలోని కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడతారు. మసాలా దినుసులు, పప్పులు, దీపావళి దుస్తుల ధరలు పెరుగుతాయని పేర్కొన్నారు. దుస్తులు, పాదరక్షల ధరలు 37శాతం దాకా పెరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఎలా ఉన్నా మనం కూడా తగ్గేదేలా లేదన్నట్లుగా వ్యవహరించాలి. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ఇదే విషయాన్ని గుర్తుచేశారు.. ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై ప్రధాని మోదీ గట్టిగా సమాధానమిచ్చారు. తమ రైతుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీ పడబోమని, దానికి ఎంత మూల్యమైనా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే మాకు అత్యంత ముఖ్యం. రైతులు, మత్స్యకారులు, డెయిరీ ఉత్పత్తిదారుల ప్రయోజనాల విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడబోదు. వారిని కాపాడటం కోసం సుంకాల భారాన్ని సొంతగా భరించడానికీ సిద్ధం అని ప్రధాని స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొంటుందన్న కారణంతో భారత్‌పై 50శాతం సుంకాలను విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో బాంబు పేల్చారు. తదుపరి మరిన్ని ఆంక్షలను చూస్తారంటూ హెచ్చరించారు. శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'భారత్‌పై మేం 50శాతం సుంకాలను విధించిన విషయం మీకు తెలుసు. ఆ దేశం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో రెండో స్థానంలో ఉంది. తొలిస్థానంలో ఉన్న చైనాకు అతి దగ్గరగా ఉంది. అందుకే భవిష్యత్తులో మరిన్ని ఆంక్షలను చూడబోతున్నారని పేర్కొన్నారు.

ట్రంప్ తీరు చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. తన వైఖరిని నెగ్గించుకోవడమే ఆయనకు ముఖ్యంగా ఉంది. ఎలన్ మస్క్ లాంటి వారినే దూరం పెట్టిన ట్రంప్‌కు భారత్ ప్రయోజనాలు ముఖ్యం కాదు. ఇకపోతే ఆపరేషన్ సింధూర్ తరవాత భారత్ సైనికంగా బలపడడంతో కూడా ట్రంప్ తట్టుకోవడం లేదని తెలుస్తోంది. ఇది కూడా ట్రంప్ వైఖరికి కారణం కావచ్చని వశ్లేషిస్తున్నారు. భారత్‌పై గతంలో విధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. అదనంగా విధించిన మరో 25శాతం ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. మన దేశంతోపాటు అనేక దేశాలపై సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయి. దీనివల్ల బిలియన్ల కొద్దీ డాలర్లు అమెరికాకు వస్తాయని ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు 10శాతం నుంచి 50శాతం దాకా ఉన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత గత పదకొండేళ్లుగా ఇలా ఎప్పుడూ జరగలేదు. అవినీతిరహితంగా పాలన సాగుతుందన్న పేరు వచ్చింది. అలాగే సాహసోపేత నిర్ణయాలు కూడా తీసుకుని సత్తా చాటింది. అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ విషాయల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సైనిక సత్తా చాటాం. పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం. ప్రపంచవ్యాప్తంగా భారత్చర్యలకు గట్టి మద్దతు లభించింది.

మోడీ సర్కార్ సాహస నిర్ణయాలకు వెనకాడదని రుజువు చేసుకుంది. సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత, ఆపరేషన్ సిందూర్తరవాత కూడా పాక్ వైఖరిలో మార్పు రాలేదు. దాయాది దేశాన్ని ప్రపంచంలో దోషిగా నిలబెట్టిన ఘనత మోడీదే అని చెప్పక తప్పదు. ట్రంప్ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో అని దేశం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో భారత్ తన సార్వభౌమాధికరం ముఖ్యమని చాటి చెప్పాలి.

## మాటల్లేవు..మాట్లాడుకోవడాలు లేవు

### భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు

వాషింగ్టన్:భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్- అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చిపోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్‌ల భారతీయులకు ఇంధన భద్రత అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు.అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నించింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం

విశేషంగా ఆకట్టుకున్న అష్టలక్ష్మీ మండపం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 08**







తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. ఈ పర్వదినాన అమ్మవారు బంగారు చీరతో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారి ఉత్సవమూర్తిని ఆస్థాన మండపానికి వేంచేపు చేసి పద్మపీఠంపై ఆశీనులను చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీ సహస్రనామార్చన, అష్టోతర శత నామావళి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రోజా, చామంతి, మల్లె, సంపంగి, తులసి, పన్నీరు ఆకు, మరువము, తామరపూలు, వృక్షి వంటి సాంప్రదాయ పుష్పాలతో అమ్మవారిని ఆరాధించారు. ఈ సందర్భంగా అమ్మవారిని 9 గ్రంథులతో(నూలుపోగు) అలంకరించారు. ఒక్కో గ్రంథిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు.భవిష్యోత్తర పురాణంలో వ్యాస భగవానుడు వరలక్ష్మీ వ్రతం పూజావిధానాన్ని, మహత్యాన్ని తెలియజేశారని ఆలయ అర్చకులు శ్రీ శ్రీనివాస ఆచార్యులు తెలిపారు. పూర్వం శంకరుడు పార్వతిదేవికి ఈ వరలక్ష్మీ వ్రతం విశిష్ఠత, ఆచరించవలసిన విధానాన్ని తెలియ చేసినట్లు పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. త్రేతాయుగంలో కుండలినీ నగరంలో నివసించిన చారుమతి అనే భక్తురాలు వరలక్ష్మీ నోము ఆచరించి పొందిన ఫల ప్రదాన్ని ఈ సందర్భంగా వివరించారు. సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మి ప్రీతితో తిరుచానూరులో శ్రీ పద్మావతీ అమ్మవారు అవతరించారని, వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలకు సత్సంతానం, దీర్ఘమాంగల్యసౌఖ్యం, సిరిసంపదలు, ఆరోగ్యం, కుటుంబ సౌఖ్యం వంటి ఎన్నో మహాఫలాలు కలుగుతాయని పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు.తరువాత 12 రకాల వివిధ నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. అనంతరం మహా మంగళ హారతితో వరలక్ష్మీ వ్రతం ముగిసింది. ఈ సందర్భంగా టిటిడి ఈవో శ్రీ జె.శ్యామల రావు మీడియాతో మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు చెప్పారు.

ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడికి అమ్మవారి ప్రసాదాలు అందించేలా చర్యలు చేపట్టామన్నారు.

మహిళలు పెద్ద సంఖ్యలో వ్రతంలో పాల్గొన్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూలైన్లు, అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ, తదితర ఏర్పాట్లు చేశామన్నారు. వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు వీక్షించేలా ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందించామన్నారు. ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా టిటిడికి చెందిన 52 ఆలయాల్లో 8 లక్షల గాజులు, 1.60 లక్షల కంకణాలు, 1.60 లక్షల పసుపు దారాలు, 1.60 లక్షల కుంకుమ ప్యాకెట్లు, లక్ష్మీ అష్టోత్తర శతనామావళి పుస్తక ప్రసాదాలను అందించామన్నారు. భక్తులను విశేషంగా అకట్టుకున్న వ్రత మండపం టిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఆస్థాన మండపంలో ఏర్పాటు చేసిన వ్రత మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. 40 మంది సిబ్బంది, 3 టన్నుల సంప్రదాయ పుష్పాలు, ఆరు రకాల 30 వేల కట్ ఫ్లవర్స్ తో మూడు రోజుల పాటు శ్రమించి అమ్మవారి ఆలయం, ఆస్థాన మండపం, వ్రత మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.ఇందులో బత్తాయి, ఆపిల్ వంటి ఫలాలు, వివిధ సంప్రదాయ పుష్పాలతో వ్రత మండపాన్ని అద్భుతంగా రూపొందించారు. మండపం పైభాగంలో గజ లక్ష్మీ అమ్మవారు, కింది భాగంలో రెండు వైపుల ఐరావతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆస్థాన మండపాన్ని అష్టలక్ష్మి మూర్తులతో, రోజాలు, తామరపూలు లాంటి రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. చెన్నైకి చెందిన దాత విరాళంతో పుష్పాలంకరణ చేపట్టామని ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు తెలిపారు. భక్తులందరూ వ్రతాన్ని వీక్షించేందుకు వీలుగా ఆస్థాన మండపంలో,

పుష్కరిణి వద్ద, వాహన మండపం వద్ద, ఫ్రైడే గార్డెన్స్, తొలప్ప గార్డెన్ వద్ద కలిపి 5 ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

స్వర్ణరథోత్సవంవరలక్ష్మీ వ్రతం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, టిటిడి బోర్డు సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మీ, శ్రీ జి.భానుప్రకాశ్ రెడ్డి, టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ శ్రీ దివాకర్ రెడ్డి, జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈఓ శ్రీ హరీంద్రనాథ్, హెడిపిపి సెక్రటరీ శ్రీ శ్రీరాం రఘునాథ్, విజివోలు శ్రీ సురేంద్ర, శ్రీ రాంకుమార్ , ఏఈఓ శ్రీ దేవరాజులు, ఆలయ అర్చకులు శ్రీ బాబుస్వామి, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతం

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ఉప కమిషనర్,ఈవో రామాంజనేయులు,వేద పండితులు జ్వాలా చక్రవర్తి,కళ్యాణ్ చక్రవర్తి,ల ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవమూర్తిని కొలువుంచి మహిళలు సామూహికంగా వ్రతం ఆచరించారు.అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.అలాగే బేతంచర్ల పట్టణంలోని సరస్వతి శిశు మందిరం ఉన్నంత పాఠశాలలో సామూహికంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. సౌభాగ్యం,ఆరోగ్యం,సంపద కలిగించే వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వ్రతం మహత్యాన్ని అర్చకుడు శ్రీకాంత్,వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలోమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 08.**





కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామి, అమ్మవార్లను మేల్కొల్పి మూలవర్లకు అభిషేకం నిర్వహించారు.అనంతరం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయ ఊంజల మండపంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లక్ష్మీ సహస్రనామార్చన, అష్టోతర శత నామావళి నిర్వహించారు. అనంతరం శ్రీ వరలక్ష్మీ వ్రతం మహత్యాన్ని ఆలయ అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో శ్రీ రవి, సూపరింటెండెంట్ శ్రీ ముని శంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సురేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రావణ పౌర్ణమియే రాఖీ పండగ

ఇదేరోజు యజ్ఞోపవీత ధారణ

తిరుమల: శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్యత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాథుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుండేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు.

# పోస్టాఫీస్ పథకాలపై కేంద్రం కీలక ప్రకటన..

చిన్న మొత్తాల పొదుపు పథకాలకు ప్రజల్లో ఫుల్ డిమాండ్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇక్కడ కేంద్ర ప్రభుత్వం మద్దతు ఉండటం సహా చిన్న మొత్తాల్లో డిపాజిట్లు చేయొచ్చు. గ్యారెంటీ రిటర్న్స్ వస్తాయి. రిస్క్ ఉండదు. షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ అనే తేడా లేకుండా ఎన్నో స్కీమ్స్ ఉన్నాయి. ఇటీవల కేంద్రం.. ఈ పథకాల వడ్డీ రేట్లను ప్రకటించింది. దేంట్లో ఇప్పుడు వడ్డీ రేట్ల సంగతేంటి? తెలుసుకుందాం.



ఎలాంటి రిస్క్ లేకుండా పెట్టుబడులపై మంచి రాబడి రావాలంటే.. బెస్ట్ ఆప్షన్ కేంద్ర ప్రభుత్వ పథకాలు అని చెప్పొచ్చు. అవే చిన్న మొత్తాల పొదుపు పథకాలు లేదా పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్స్. దీనికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఉంటుంది. రిస్కే లేకుండా కేంద్రం మద్దతుతో గ్యారెంటీ రిటర్న్స్ వస్తాయి. నిర్దిష్ట వడ్డీ రేట్ల ప్రకారం.. నిర్ణీత కాలానికి.. స్థిరమైన రిటర్న్స్ సొంతం చేసుకోవచ్చు. ఇందులో అతిపెద్ద బెనిఫిట్.. చాలా చిన్న మొత్తాల్లో పెట్టుబడులు పెట్టి కూడా ఈ పథకాల్లో చేరొచ్చు. కొన్ని పథకాల్లో మంచి పన్ను ప్రయోజనాలు ఉంటాయి. ఇక్కడ స్వల్ప కాలం, దీర్ఘకాలం ఇలా వేర్వేరు వ్యవధులకు వేర్వేరు స్కీమ్స్ ఉన్నాయి. సీనియర్ సిటిజెన్ల కోసం, ఉద్యోగుల కోసం, ఆడపిల్లల కోసం, మహిళల కోసం.. ఎవరి కోసం వారికి ప్రత్యేకంగా పథకాలు ఉన్నాయని చెప్పొచ్చు.

ఈ చిన్న మొత్తాల పొదుపు పథకాల వడ్డీ రేట్లను కేంద్రం ప్రతి 3 నెలలకు ఓసారి సవరిస్తుంటుంది. ద్రవ్యోల్బణం ఆధారంగా వడ్డీ రేట్లను పెంచడం లేదా తగ్గించడం లేదా స్థిరంగా ఉంచడం చేస్తుంటుంది. గత కొంత కాలంగా వడ్డీ రేట్లను తగ్గించట్లేదు కానీ అలా అని పెంచట్లేదు కూడా. ఇప్పుడు అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికం ముగిసిన తర్వాత.. జనవరి- మార్చికి సంబంధించి వడ్డీ రేట్లను కేంద్రం ప్రకటించింది. అయితే వడ్డీ రేట్లు పెరుగుతాయనుకుంటే మరోసారి ఇన్వెస్టర్లకు నిరాశే ఎదురైంది. అన్ని పథకాల్లో వడ్డీ రేట్లను యథాతథంగానే ఉంచింది.

స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్‌లో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌కు అత్యంత ఆదరణ ఉంది. అయితే ఇక్కడ గత కొన్నాళ్లుగా వడ్డీ రేట్లు తగ్గుతూ వచ్చాయి. 2000 సంవత్సరంలో 12 శాతం వడ్డీ రేటు ఉండగా.. 2020 నాటికి అది 7.10 శాతానికి పడిపోయింది. అప్పటినుంచి స్థిరంగానే ఉంది. ఈసారైనా పెంచుతారనుకుంటే మరోసారి నిరాశే ఎదురైంది.

సుకన్య సమృద్ధి యోజన పథకం వడ్డీ రేట్లు సరిగ్గా ఏడాది కిందట 8 శాతం నుంచి 8.20 శాతానికి పెరగ్గా అప్పటినుంచి వరుసగా నాలుగోసారీ స్థిరంగానే ఉంది. ఇది కేవలం ఆడపిల్లల కోసమే ప్రత్యేకంగా ఉద్దేశించిన పథకం. పదేళ్ల లోపు వయసున్న బాలికలు ఇందులో చేరొచ్చు. సీనియర్ సిటిజెన్ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ రేట్లు 8.20 శాతంగా ఉన్నాయి. ఇది రిటైర్మెంట్ తర్వాత మంచి బెనిఫిట్ అందిస్తుంది. గరిష్ట పెట్టుబడులతో నెలకు దాదాపు రూ. 20 వేలకుపైగా అందుకోవచ్చు.

ఇతర పథకాల విషయానికి వస్తే.. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌లో వడ్డీ రేటు 7.7 శాతంగా ఉంది. కిసాన్ వికాస్ పత్రలో 7.50 శాతంగానే వడ్డీ రేటు ఉంది. ఇక్కడ 115 నెలల్లో అకౌంట్ మెచ్యూర్ అవుతుంది. పోస్టాఫీస్ ఐదేళ్ల టైమ్ డిపాజిట్‌లో కూడా వడ్డీ రేటు 7.50 శాతంగానే ఉంది. మంత్లీ ఇన్‌కం అకౌంట్ పథకంలో వడ్డీ రేటు 7.40 శాతంగా ఉంది. పీపీఎఫ్ సహా మూడేళ్ల టైమ్ డిపాజిట్ వడ్డీ రేటు 7.10 శాతంగా ఉంది. రెండేళ్ల టైమ్ డిపాజిట్ వడ్డీ రేటు 7 శాతంగా ఉంది. ఏడాది టైమ్ డిపాజిట్‌లో 6.9 శాతం, ఐదేళ్ల రికరింగ్ డిపాజిట్ వడ్డీ రేటు 6.7 శాతంగా ఉండగా.. పోస్టాఫీస్ సేవింగ్స్ డిపాజిట్‌లో మాత్రం వడ్డీ రేటు 4 శాతంగానే ఉంది.

## పర్సనల్ లోన్ కోసం చూస్తున్నారా?

బ్యాంకుల్లో పర్సనల్ లోన్లు తీసుకునే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరిగిందని చెప్పొచ్చు. బ్యాంకులు ఒకప్పటి కంటే ఇటీవల దూకుడు పెంచాయి. సులభంగానే లోన్లు మంజూరు చేస్తున్నాయి. ప్రాసెస్ కూడా ఈజీగానే చేస్తున్నాయి. లోన్ తీసుకోవాలంటే సిబిల్ స్కోరు కీలకంగా ఉంటుంది. మరి తక్కువ వేతనం ఉన్నా లోన్లు పొందొచ్చా.. ఇందుకోసం ఏమేం పరిశీలించాలో తెలుసుకుందాం.




మీరు పర్సనల్ లోన్ తీసుకోవాలని చూస్తున్నారా? అయితే మీకు జీతం తక్కువగా ఉందని ఆలోచిస్తున్నారా. అయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీరు ఇప్పటికీ పర్సనల్ లోన్ కోసం అప్లై చేసుకోవచ్చు. చాలా బ్యాంకులు ఇప్పటికీ తక్కువ జీతం ఉన్నప్పటికీ లోన్లు మంజూరు చేస్తున్నాయి. అయితే ఇక్కడ కొన్ని షరతులు వర్తిస్తాయి. అందుకే.. తక్కువ జీతం ఉన్న వారు బ్యాంకుల్లో పర్సనల్ లోన్ తీసుకోవాలనుకుంటే.. మీరు కొన్ని విషయాలు తెలుసుకోవాల్సి ఉంటుంది. ముందుగా లోన్ ఎందుకోసమో ఆలోచించుకోవాలి. ఏదైనా కార్యక్రమం నిర్వహించేందుకా? ఇంటి పునరుద్ధరణ కోసమా? వెకేషన్ వెళ్లేందుకా? ప్రియమైన వారికి ఏదైనా గిఫ్ట్ కొనుగోలు చేసేందుకా? అని ముందుగా తెలుసుకోవాలి.

ఇంకా లోన్ కోసం అప్లై చేసుకునే ముందు మీ అర్హతల గురించి తెలుసుకోవాలి. కొన్ని బ్యాంకులు కనీస జీతం చూస్తుంటాయి. చాలా సార్లు ఇదే మీరు లోన్ పొందకుండా ఆపే అవకాశాలు ఉంటాయి. అందుకే తక్కువ జీతం ఉండి.. వ్యక్తిగత రుణాల కోసం ప్రయత్నిస్తుంటే.. ఏమేం విషయాల్ని పరిగణనలోకి తీసుకోవాలో చూద్దాం.

లోన్ అమౌంట్- చిన్న మొత్తం లోన్ తీసుకోవడం ద్వారా.. చిన్న మొత్తాల్లో ఇన్‌స్టాల్‌మెంట్ల ద్వారా తిరిగి చెల్లించేందుకు సాధ్యపడుతుంది. మీ జీతం తక్కువగా ఉంటే.. అప్పుడు తక్కువ మొత్తంలో లోన్ పొందేందుకు మీరు అర్హులుగా ఉంటారని చెప్పొచ్చు. ఒకవేళ లోన్ రీపేమెంట్ కోసం ఎక్కువ కాలవ్యవధి తీసుకున్నట్లయితే అప్పుడు నెలవారీగా ఈఎంఐ నగదును తగ్గించుకోవచ్చు.

కో అప్లికెంట్- మీ జీతం తక్కువ ఉన్న సమయంలో, లోన్ కోసం చూస్తుంటే ఇక్కడ గ్యారెంటర్ లేదా కో- అప్లికెంట్‌ను రికమెండ్ చేయొచ్చు. వీరికి ఇక్కడ మంచి సిబిల్ స్కోరు సహా స్థిరంగా ఎక్కువ ఆదాయం ఉంటే లోన్ పొందే ఛాన్స్‌లు పెరుగుతాయి.

ఎక్కువ సిబిల్ స్కోరు- మీ సిబిల్ స్కోరు 700 కంటే ఎక్కువగా ఉన్నట్లయితే అప్పుడు తక్కువ వడ్డీ రేటుకే లోన్ పొందే ఛాన్స్ ఉంటుంది.

ప్రముఖ కంపెనీ- ఒకవేళ మీరు ప్రముఖ కంపెనీలో పనిచేస్తూ.. తక్కువ జీతం పొందుతున్నా లోన్ పొందేందుకు ఇది పెద్ద అడ్డంకిగా ఉండకపోవచ్చు.

డెట్ టు ఇన్‌కం రేషియో- మీరు ఇప్పటికే వేర్వేరు రుణాలు తీసుకొని ఉంటే అప్పుడు పర్సనల్ లోన్ పొందడం కాస్త కష్టమే. ఇక్కడ డెట్- టు- ఇన్‌కం నిష్పత్తి కీలకంగా ఉంటుంది. అంటే ఉదాహరణకు మీ జీతం రూ. లక్షగా ఉంటే లోన్ ఈఎంఐ రూ. 40 వేల కంటే తక్కువగా ఉండాలి. ఇదే రూ. 40 వేల జీతం ఉన్నట్లయితే.. ఈఎంఐ రూ. 16 వేల కంటే తక్కువ ఉండాలన్నమాట.

## కనీసం రూ. 500 పెట్టుబడి పెడితే చాలు..

మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేస్తే దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ వస్తాయని నిపుణులు చెబుతుంటారు. రిస్క్ ఉన్నప్పటికీ మంచి ఫండ్స్ లాంగ్ రన్‌లో లాభాలు ఇచ్చేవి చాలానే ఉంటాయి. స్టాక్ మార్కెట్లకు ప్రత్యామ్నాయంగా దీనిని చూస్తుంటారు. ఇప్పుడు మార్కెట్లోకి మూడు కొత్త మ్యూచువల్ ఫండ్స్ వచ్చాయి. ఇప్పుడు వీటిని సబ్‌స్క్రైబ్ చేసుకోవచ్చు. మార్కెట్లోకి ఇప్పుడు మరో 3 మ్యూచువల్ ఫండ్స్ వచ్చాయి. వీటిని ఇప్పుడు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులో ఉంచారు. 3 ఫండ్స్ థిమాటిక్ ఫండ్, ఈఎల్ఎస్ఎస్ కేటగిరీ ఫండ్, గిల్ట్ ఫండ్ ఉన్నాయి. ఇందులో బజాజ్ ఫిన్‌సర్వ్ మ్యూచువల్ ఫండ్ నుంచి 2 స్కీమ్స్ ఉన్నాయి. మరొకటి యూటీఐ మ్యూచువల్ ఫండ్. ఇందులో బజాజ్ ఫిన్‌సర్వ్ టాక్స్ సేవర్ ఫండ్ గురించి ప్రధానంగా చెప్పుకోవాలి. ఇది ఈఎల్ఎస్ఎస్ ఫండ్. అంటే దీంట్లో పెట్టుబడులపై భారీగా పన్ను ఆదా చేసుకోవచ్చు. ఆర్థిక సంవత్సరంలో రూ. 1.50 లక్షల వరకు టాక్స్ తగ్గించుకోవచ్చని చెప్పొచ్చు. సబ్‌స్క్రిప్షన్ ఇప్పటికే ప్రారంభం కాగా.. జనవరి 22 లాస్ట్ డేట్. ఇక దీంట్లో కనీసం రూ. 500 తో ఇన్వెస్ట్ చేయొచ్చు. ఒకేసారి లేదా సిప్ రూపంలో ఇన్వెస్ట్ చేయొచ్చు. దేంట్లో అయినా కనీసం రూ. 500 సరిపోతుంది. గరిష్టంగా ఎంతైనా పెట్టొచ్చు. సిప్‌కు అయితే కనీసం 6 ఇన్‌స్టాల్‌మెంట్స్ చెల్లించాలి. బజాజ్ ఫిన్‌సర్వ్ గిల్ట్ ఫండ్ కూడా సబ్‌స్క్రిప్షన్ ప్రారంభించగా.. జనవరి 13 వరకు కొనసాగనుంది. ఇది రుణ తరగతికి చెందిన ఓపెన్ ఎండెడ్ పథకం. దీంట్లో కనీస పెట్టుబడి రూ. 5000 గా ఉంది. ప్రధానంగా ప్రభుత్వ సెక్యూరిటీల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. అందుకే ఇక్కడ పెట్టుబడులపై పెద్దగా రిస్క్ లేదు. దీర్ఘకాలంలో స్థిరమైన ప్రతిఫలం ఆశించే మదుపరులకు ఈ స్కీమ్ అనువుగా ఉంటుంది.

# డిపాజిట్లపై దేంట్లో ఎక్కువ లాభం..

సేవింగ్స్ అకౌంట్ల కంటే బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మంచి రిటర్న్స్ వస్తాయని చెప్పొచ్చు. దీర్ఘకాలంలో కూడా మంచి వడ్డీ రేట్లు ఉంటాయి. అయితే ఇప్పుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పోస్టాఫీస్.. రెండింట్లో వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయి.. దేంట్లో ఎక్కువ ఉన్నాయి. రిస్క్ లేకుండా రిటర్న్స్ సాధించాలంటే బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు బెస్ట్ ఆప్షన్‌గా ఉంటాయి. ఇక్కడ రిస్క్ ఉండదు. నిర్దిష్ట వడ్డీ రేట్ల ప్రకారం.. మెచ్యూరిటీకి చేతికి డబ్బులు అందుతాయి. ఇక్కడ వడ్డీ రేట్లే వేర్వేరుగా ఉంటాయి. బ్యాంకుల్ని బట్టి వడ్డీ రేట్లు మారుతుంటాయి. టెన్యూర్‌ను బట్టి కూడా ఒక్కో బ్యాంకులో వడ్డీ రేట్లు ఒక్కోలా ఉంటాయి. ఇక్కడ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఒకేసారి డబ్బులు డిపాజిట్ చేస్తే.. మెచ్యూరిటీ సమయంలో పెద్ద మొత్తంలో చేతికి రిటర్న్స్ అందుతాయన్న సంగతి తెలిసిందే. బ్యాంకుల్లో పొదుపు ఖాతాల కంటే .. ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనే వడ్డీ రేట్లు ఆకర్షణీయంగా ఉంటాయని చెప్పొచ్చు. అందుకే సంప్రదాయ పెట్టుబడిదారులు ఎక్కువగా వీటిల్లో డిపాజిట్ చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఇప్పుడు మనం ఎస్బీఐ, అదే విధంగా పోస్టాఫీస్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో వడ్డీ రేట్లు దేంట్లో ఎలా ఉన్నాయి.. ఇంకా వడ్డీ రేట్లు దేంట్లో ఎలా.. రిటర్న్స్ ఎంత వస్తాయి వంటి వివరాల్ని తెలుసుకుందాం. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు.. ఎస్బీఐ ఏడాది నుంచి ఐదేళ్ల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కనీసం 6.50 శాతం నుంచి 7 శాతం వరకు వడ్డీ రేట్లు ఉన్నాయి. ఈ బ్యాంకులో ఏడాది టెన్యూర్ డిపాజిట్‌పై వడ్డీ రేట్లు 6.8 శాతంగా ఉండగా.. రెండేళ్ల డిపాజిట్‌పై 7 శాతం, మూడేళ్లు, నాలుగేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.75 శాతం వడ్డీ అందుతోంది. అదే ఐదేళ్లకు అయితే ఇందులో 6.50 శాతంగా వడ్డీ రేట్లు ఉన్నాయి. కాబట్టి ఇక్కడ రూ. 5 లక్షలు డిపాజిట్ చేసిన వారికి ఆయా వడ్డీ రేట్ల ప్రకారం ఎంతొచ్చిందనేది చూద్దాం. ఏడాది డిపాజిట్‌పై 6.8 శాతం చొప్పున చూస్తే .. 5 లక్షలపై వడ్డీ రూ. 34,877 వస్తుంది. రెండేళ్లలో 7 శాతం లెక్కన అయితే రూ. 74,441 వడ్డీ అందుతుంది. 3,4 ఏళ్లలో చూస్తే వరుసగా 6.75 శాతం చొప్పున రూ. 1,11,196, రూ. 1,53,508 వడ్డీ చొప్పున వస్తుంది. ఐదేళ్లలో 6.50 శాతం లెక్కన రూ. 1,90,210 వడ్డీ అందుతుంది. పోస్టాఫీసుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లను టైమ్ డిపాజిట్లుగా పేర్కొంటారు. ఇక్కడ ఏడాది, రెండేళ్లు, మూడేళ్లు, ఐదేళ్ల టెన్యూర్‌తో మాత్రమే ఉంటాయి. వీటిల్లో వడ్డీ రేట్లు వరుసగా 6.9 శాతం, 7 శాతం, 7.10 శాతం, 7.50 శాతంగా ఉన్నాయి. ఇక్కడ 5 లక్షలు జమ చేస్తే.. వరుసగా ఏడాదిలో రూ. 35,403బీ రెండేళ్లలో 74,441బీ మూడేళ్లలో రూ. 1,17,538బీ ఐదేళ్లలో రూ. 2,24,974 వస్తుంది. ఎస్బీఐ, పోస్టాఫీసుల్లో పోల్చి చూస్తే.. కేవలం రెండేళ్ల డిపాజిట్‌పైనే ఒకటే వడ్డీ రేటు ఒకటే రిటర్న్స్ వస్తాయి. మిగతా అన్నింటిలోనూ పోస్టాఫీస్ డిపాజిట్లలోనే వడ్డీ అధికంగా వస్తుందని చెప్పొచ్చు.




# బైడెన్ సర్కార్ నిర్ణయంతో అమెరికన్లు సంతోషంగా లేరు..



ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై.. మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్న డొనాల్డ్ ట్రంప్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జో బైడెన్ సర్కార్ తీసుకున్న నిర్ణయంతో అమెరికన్లు సంతోషంగా లేరని మండిపడ్డారు. మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మృతి సందర్భంగా అమెరికాలో నెల రోజుల పాటు జాతీయ జెండాను అవనతం చేయాలని జో బైడెన్ ఇచ్చిన ఆదేశాలపై ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. తన ప్రమాణ స్వీకారం సమయంలో అమెరికా జెండా అవనతం చేసి ఉండటం ఏంటని ప్రశ్నించారు.

గత నవంబర్‌లో నిర్వహించిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్.. ఈ నెల 20వ తేదీన అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే ఇటీవలె అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మి కార్టర్ మృతి చెందిన విషయం తెలిసిందే. జిమ్మి కార్టర్ మృతికి సంతాపంగా ఇప్పటికే ప్రస్తుతం అధికారంలో ఉన్న జో బైడెన్ నేతృత్వంలోని డెమోక్రాటిక్ ప్రభుత్వం.. 30 రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించింది. ఈ 30 రోజుల పాటు అమెరికా జాతీయ జెండాను అవనతం చేయనున్నారు. అంటే సగం వరకు మాత్రమే జెండాను ఎగురవేస్తారు. అయితే ఈ 30 రోజులలోనే అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తాను బాధ్యతలు తీసుకునే సమయంలో జాతీయ జెండా సగం వరకే ఎగురవేసి ఉండటం అమెరికావాసులకు నచ్చడం లేదని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన ట్రూత్ సోషల్ వేదికగా డొనాల్డ్ ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. తాను అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే సమయంలో జాతీయజెండా అవనతం చేసి ఉండడాన్ని బైడెన్ కార్యవర్గం చాలా గొప్ప విషయంగా భావిస్తున్నారని మండిపడ్డారు. ఎందుకంటే నిజానికి వారికి దేశం అంటే ప్రేమ లేదని పేర్కొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మృతి కారణంగా.. అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం సమయంలో జాతీయ జెండా అవనతమై ఉండటం ఇదే తొలిసారి కావచ్చని తెలిపారు. దీన్ని ఎవరూ ఆమోదించరని.. ఈ నిర్ణయంపై ఏ అమెరికన్ పౌరుడు కూడా సంతోషంగా లేరని ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇక వైట్‌హౌస్ మాత్రం.. జిమ్మీ కార్టర్ మృతి సందర్భంగా ప్రకటించిన సంతాప దినాల నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే ఆలోచన లేదని వైట్‌హౌస్ ప్రతినిధి కరీన్ జిన్ పియర్ స్పష్టం చేశారు. మరోవైపు.. జనవరి 20వ తేదీన అమెరికా 44వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇక ఇటీవల జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు జేమ్స్ ఇ.కార్టర్ 3 వెల్లడించారు. 1977-1981 మధ్య కాలంలో అమెరికాకు 39వ అధ్యక్షుడిగా జిమ్మీ కార్టర్ పని చేశారు.

# లగ్జరీ వాచ్‌లు, హ్యాండ్‌బ్యాగ్‌లు..

థాయిలాండ్ ప్రధాని ఆస్తుల చిట్టా వింటే మతి పోవాల్సిందే. కొన్ని నెలల క్రితం థాయిలాండ్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పెటోంగ్టార్న్ షినవత్ర.. తాజాగా తన ఆస్తులు ప్రకటించారు. తనకు 400 మిలియన్ డాలర్ల ఆస్తులు ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా తన వద్ద లగ్జరీ వస్తువులు ఉన్నాయని పేర్కొన్నారు. 75 లగ్జరీ వాచ్‌లు, 200 డిజైనర్ బ్యాగులు ఉన్నాయని వెల్లడించారు. ఆమె తండ్రి థాయిలాండ్ ప్రధానమంత్రిగా పనిచేయగా.. తాజాగా ఆమె బాధ్యతలు చేపట్టారు. థాయిలాండ్ ప్రధానమంత్రి పెటోంగ్టార్న్ షినవత్ర.. తన ఆస్తుల వివరాలను జాతీయ అవినీతి వ్యతిరేక కమిషన్-ఎన్ఏసీసీకు సమర్పించారు. కొన్ని నెలల క్రితం థాయిలాండ్ పీఎంగా పదవిని చేపట్టిన పెటోంగ్టార్న్ షినవత్రకు 400 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో ఏకంగా రూ.3500 కోట్ల ఆస్తులు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే థాయిలాండ్ మాజీ ప్రధానమంత్రి తక్సిన్ షినవత్ర చిన్న కుమార్తె అయిన ఈ పెటోంగ్టార్న్ షినవత్ర ప్రస్తుతం థాయిలాండ్ ప్రధానిగా కొనసాగుతున్నారు. 38 ఏళ్ల పెటోంగ్టార్న్ షినవత్ర వద్ద లగ్జరీ వస్తువులు ఉన్నట్లు తెలిపారు. తన సంపద అక్షరాల రూ.3,430 కోట్లకు పైమాటేనని థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్ర వెల్లడించారు. అందులో 75 లగ్జరీ వాచ్‌లు, 200 డిజైనర్ బ్యాగులు కూడా ఉన్నాయని తెలిపారు. 400 మిలియన్ డాలర్ల విలువ థాయ్ కరెన్సీలో 13.8 బిలియన్ల బాత్‌గా ఉన్నట్లు పేర్కొన్నారు. అందులో 5 బిలియన్ బాత్‌ను ఆమె అప్పుల కింద చూపించినట్లు ఎన్ఏసీసీ వెల్లడించింది. డిపాజిట్లు, నగదు రూపంలో ఆమె వద్ద ఒక బిలియన్ బాత్ ఉన్నట్లు తెలిపింది. అలాగే పెటోంగ్టార్న్ షినవత్రకు.. లండన్, జపాన్‌లో ఆస్తులు ఉన్నాయి. మాజీ ప్రధాని తక్సిన్ షినవత్ర మాంచెస్టర్ సిటీ ఫుట్‌బాల్ క్లబ్ ఒకప్పటి ఓనర్ కావడం గమనార్హం. ఇక తక్సిన్ షినవత్ర ఆస్తుల విలువ 2.1 బిలియన్ డాలర్లు అని తెలుస్తోంది. ఆయన థాయ్‌లాండ్‌లోని టాప్-10 మంది ధనవంతుల్లో ఒకరు కావడం గమనార్హం. టెలికమ్యూనికేషన్ సంస్థ షిన్ కార్పొరేషన్ ద్వారా ఆయన భారీ ఆస్తులు కూడబెట్టారు. ఇదిలా ఉంటే థాయ్‌లాండ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రెండో మహిళగా పేటోంగ్టార్న్ షినవత్ర నిలిచారు. ఆమె తండ్రి తక్సిన్ షినవత్ర 2001లో థాయిలాండ్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత 2006లో సైనిక తిరుగుబాటుతో ఆయన పదవి నుంచి దిగిపోయారు. 2011 నుంచి 2014 మధ్యకాలంలో పేటోంగ్టార్న్ షినవత్ర మేనత్త (తక్సిన్ షినవత్ర సోదరి) యింగ్లక్ షినవత్ర థాయిలాండ్ ప్రధానిగా ఉన్నారు.



# హష్ మనీ కేసులో ట్రంప్‌కు శిక్ష విధిస్తా..

హష్ మనీ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న డొనాల్డ్ ట్రంప్‌కు ఈనెల 10వ తేదీన శిక్ష విధించనున్నట్లు న్యూయార్క్ కోర్టు జడ్జి స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు తాను శిక్ష విధిస్తానని.. అయితే దాన్ని అనుభవించాల్సిన అవసరం లేదని.. ఫైన్ కూడా చెల్లించాల్సిన అవసరం లేదని వెల్లడించారు. ఈ హష్ మనీ కేసులో ట్రంప్‌కు అన్‌కండిషనల్ డిశ్చార్జ్‌ను అమలు చేయనున్నట్లు న్యూయార్క్ కోర్టు న్యాయమూర్తి తాజాగా వెల్లడించారు.

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు పోర్న్ స్టార్‌కు చెందిన హష్ మనీ కేసు మాత్రం వీడటం లేదు. ఈ హష్ మనీ కేసులో డొనాల్డ్ ట్రంప్ అభియోగాలు ఎదుర్కొంటుండగా.. ఈ కేసులో వాదనలు ముగించిన కోర్టు.. జనవరి 10వ తేదీన తుది తీర్పును వెలువరించనుంది. తాజాగా ఈ కేసు గురించి సదరు జడ్జి స్పందించారు. హష్ మనీ కేసులో డొనాల్డ్ ట్రంప్‌కు శిక్ష విధిస్తానని తేల్చి చెప్పారు. అయితే ఈ కేసులో ట్రంప్ శిక్ష అనుభవించాల్సిన అవసరం లేదని చెప్పడం గమనార్హం. హష్ మనీ కేసుపై తాజాగా విచారణ జరిగింది. ఈ నేపథ్యంలోనే ఈనెల 10వ తేదీన ఈ కేసులో శిక్ష విధిస్తానని న్యూయార్క్ జస్టిస్ హవాన్ మర్చన్ తాజాగా ఆదేశాలు జరీ చేశారు.

అయితే ఈనెల 20వ తేదీన అమెరికాకు కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే.. ట్రంప్ ఈ కేసులో దోషిగా తేలినా జైలు శిక్ష అనుభవించాల్సిన అవసరం లేదని జస్టిస్ హవాన్ మర్చన్ తేల్చి చెప్పారు. అంతేకాకుండా ఈ కేసులో జరిమానా కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా అన్‌కండిషనల్ డిశ్చార్జ్‌ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇక శిక్ష విధించే జనవరి 10వ తేదీన వ్యక్తిగతంగా లేదా వర్చువల్‌గా డొనాల్డ్ ట్రంప్ కోర్టులో హాజరయ్యేందుకు అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. దీంతో శిక్ష పడిన తర్వాత వైట్‌హౌస్‌లోకి అడుగుపెట్టే తొలి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ నిలవనున్నట్లు స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి.

**ట్రంప్‌కు ఈ హష్ మనీ కేసులో శిక్ష విధించాలని న్యూయార్క్ కోర్టు జడ్జి తీసుకున్న నిర్ణయాన్ని ట్రంప్ ప్రతినిధి స్టీవెన్ చియుంగ్ తీవ్రంగా ఖండించారు. చట్ట విరుద్ధమైన కేసును వెంటనే కొట్టివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే పోర్న్ స్టార్ స్టార్మీ డానియల్స్‌కు సంబంధించి హష్ మనీ కేసులో ఇప్పటికే ట్రంప్ దోషిగా తేలారు. ఈ కేసులో 2024 నవంబరులోనే న్యూయార్క్ కోర్టు శిక్ష విధించాల్సి ఉండగా.. అదే సమయంలో అమెరికా కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. దీంతో ఆయన క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ఆయన న్యూయార్క్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన కోర్టు శిక్షను కొన్ని రోజులు వాయిదా వేసింది. ఆ తర్వాత ఈ కేసులో ట్రంప్‌కు రక్షణ కల్పించే అవకాశాలు లేవని తేల్చి చెప్పింది.**



ఇక డొనాల్డ్ ట్రంప్‌కు ఈ హష్ మనీ కేసులో శిక్ష విధించాలని న్యూయార్క్ కోర్టు జడ్జి తీసుకున్న నిర్ణయాన్ని ట్రంప్ ప్రతినిధి స్టీవెన్ చియుంగ్ తీవ్రంగా ఖండించారు. చట్ట విరుద్ధమైన కేసును వెంటనే కొట్టివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే పోర్న్ స్టార్ స్టార్మీ డానియల్స్‌కు సంబంధించి హష్ మనీ కేసులో ఇప్పటికే ట్రంప్ దోషిగా తేలారు. ఈ కేసులో 2024 నవంబరులోనే న్యూయార్క్ కోర్టు శిక్ష విధించాల్సి ఉండగా.. అదే సమయంలో అమెరికా కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. దీంతో ఆయన క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ఆయన న్యూయార్క్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన కోర్టు శిక్షను కొన్ని రోజులు వాయిదా వేసింది. ఆ తర్వాత ఈ కేసులో ట్రంప్‌కు రక్షణ కల్పించే అవకాశాలు లేవని తేల్చి చెప్పింది.

పోర్న్ స్టార్ స్టార్మీ డానియల్స్‌తో డొనాల్డ్ ట్రంప్ ఏకాంతంగా గడిపారనే ఆరోపణలు ఉన్నాయి. 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ఆమె ఈ విషయాన్ని బయటికి చెప్పకుండా ట్రంప్ తన లాయర్ ద్వారా ఆమెకు 1.30 లక్షల డాలర్ల హష్‌మనీని ఇప్పించారనేది ప్రధాన ఆరోపణ. రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ప్రచార కార్యక్రమాల కోసం వచ్చిన విరాళాల నుంచి ఈ డబ్బును ఖర్చు చేశారని.. అంతేకాకుండా వాటి కోసం రికార్డులను మార్చేశారని ట్రంప్‌పై అభియోగాలు ఉన్నాయి. మొత్తం 34 అంశాల్లో ట్రంప్‌పై నేరారోపణలు నమోదు కాగా.. 6 వారాల విచారణ తర్వాత ట్రంప్‌పై మోపిన అభియోగాలన్నీ నిజమేనని 12 మంది జడ్జిలతో కూడిన ధర్మాసనం ఏకాభిప్రాయంతో సంచలన తీర్పు ఇచ్చింది. ట్రంప్‌తో గడిపింది నిజమేనని స్టార్మీ డానియల్స్ కోర్టుకు వెల్లడించింది. ఆమెతో పాటు మొత్తం 22 మంది సాక్షులను కోర్టు విచారణ జరిపింది.

ఉత్తేజిత దినపత్రిక





# 17 నుంచి 593కు పెరిగిన షేరు..

మీరు స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? దీర్ఘకాలం పాటు హోల్డ్ చేస్తున్నారా? షార్ట్ టర్మ్‌లోనే మంచి లాభాలు ఆశిస్తున్నారా? చాలా వరకు పెట్టుబడులు పెట్టి ఓపికతో ఎదురుచూస్తే దీర్ఘకాలంలో అదిరిపోయే రిటర్న్లు ఇచ్చే స్టాక్స్ చాలానే ఉంటాయి. అయితే కొన్ని స్టాక్స్ షార్ట్ టర్మ్‌లో అద్భుతమైన లాభాలు అందిస్తాయి. కానీ మనం ఇప్పుడు మాట్లాడుకోబోయే స్టాక్ మాత్రం షార్ట్ టర్మ్‌లో అదే విధంగా లాంగ్ టర్మ్‌లో ఇన్వెస్టర్లకు మంచి లాభాలు అందించడం విశేషం. 6 నెలల్లోనూ వందల శాతం మేర స్టాక్ పెరిగింది. అయితే మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకుంటే మంచిది. అప్పుడే పెద్దగా రిస్క్ లేకుండా లాభాలు ఆశించవచ్చు.

ఆ స్టాక్ పేరే జై బాలాజీ ఇండస్ట్రీస్ లిమిటెడ్. ఈ స్టాక్‌లో ఐదేళ్ల కిందట రూ. 50 వేలు ఇన్వెస్ట్ చేసినా.. ఇప్పుడు వారి సంపద రూ.18 లక్షలు కావడం విశేషం. అదే లక్ష పెట్టుబడి పెట్టినోళ్లకు రూ. 36 లక్షలొచ్చాయి. జై బాలాజీ ఇండస్ట్రీస్ 1999లో ప్రారంభమైంది. 2023, సెప్టెంబర్ వరకు అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. ఈ స్టీల్ స్పాంజ్ ఐరన్ బిజినెస్ కంపెనీలో ప్రమోటర్ల వాటా 60 శాతానికిపైగా ఉంది. %ఖీ××% వాటా 0.76 శాతం కాగా.. పబ్లిక్ హోల్డింగ్స్ 17.46 శాతంగా ఉంది. ఈ జై బాలాజీ కంపెనీ మార్కెట్ విలువ రూ. 9.65 వేల కోట్లుగా ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 641.90 కాగా.. కనిష్ట విలువ రూ. 39.05. ఇక శుక్రవారం సెషన్ ముగిసే సరికి ప్రస్తుతం రూ. 593 వద్ద ఉంది. ఈ స్టాక్ షార్ట్ టర్మ్‌లో అలాగే లాంగ్ టర్మ్‌లో ఎలాంటి రిటర్న్లు ఇచ్చిందో ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రస్తుతం కాస్త ఒడుదొడుకుల్లో ట్రేడవుతున్న ఈ స్టాక్ గత 6 నెలల కాలంలో ఏకంగా 630 శాతం పెరిగింది. అంటే 6 నెలల కిందట మే నెలలో ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెడితే ఇప్పుడు వారి సంపద రూ. 7.30 లక్షలకు చేరింది. ఇక ఈ ఏడాదిలో ఇప్పటివరకు చూస్తే దాదాపు 1000 శాతం పెరిగింది. ఈ సంవత్సరం ఆరంభంలో ఇందులో రూ. లక్ష పెట్టుబడి పెట్టినోళ్లకు రూ. 10 లక్షలకుపైగా లాభం వచ్చింది. ఏడాది వ్యవధిలో 1350 శాతం పెరిగింది. లక్షను రూ. 15 లక్షలు చేసిందన్నమాట. షార్ట్ టర్మ్‌లో కాదు.. లాంగ్ టర్మ్‌లో అంటే గత ఐదేళ్లలో మైండ్ బ్లోయింగ్ రిటర్న్లు అందించింది. ఈ క్రమంలో 3388 శాతం పెరిగింది. ఈ లెక్కన ఐదేళ్ల కింద లక్ష పెట్టుబడితో ఈ షేర్లు కొన్నవారు అలాగే హోల్డ్ చేసినట్లయితే ఇప్పుడు వారి చేతికి రూ. 35 లక్షలు రావడం విశేషం. రానున్న రోజుల్లోనూ ఈ స్టాక్ పుంజుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు.

కొత్త సంవత్సరానికి ముందు, ఏడాది చివర్లో మంచి మంచి ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ఇంకా కొనాలంటే ఇప్పుడే కొనుగోలు చేయడం బెటర్ అని చెబుతున్నారు. వచ్చే సంవత్సరం జనవరి నుంచి కార్ల ధరలు పెరగనున్నట్లు ఇప్పటికే కొన్ని కంపెనీలు ప్రకటించాయి. అవేంటో చూడండి. దిగ్గజ కార్ మేకర్, దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ కీలక ప్రకటన చేసింది. 2024 జనవరి నుంచి కార్ల ధరల్ని పెంచనున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు ఫైలింగ్‌లో వెల్లడించింది. పెరిగిన ఒత్తిడి సహా ద్రవ్యోల్బణం, నిర్వహణ వ్యయాలు పెరుగుతున్న కారణంగా కార్ల రేట్లను పెంచాల్సి వస్తుందని స్పష్టం చేసింది. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతుండటం సహా ముడి సరకు ధరలు కూడా పెరగడంతో కార్ల ధరల్ని పెంచుతున్నట్లు తెలిపింది మారుతీ సుజుకీ. ఈ ధరల పెంపు జనవరి నుంచి వర్తిస్తుందని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. అయితే ఎంత శాతం పెంచుతుందో మాత్రం ప్రకటించలేదు. మోడళ్లను బట్టి ఈ ధరల పెంపు ఉంటుందని తెలిపింది మారుతీ సుజుకీ. రూ. 3.54 లక్షల నుంచి రూ. 28.42 లక్షల ధరల శ్రేణిలో ఆల్టో నుంచి ఇన్‌విక్టో వరకు వివిధ మోడళ్లను విక్రయిస్తోంది మారుతీ సుజుకీ. ఈ కంపెనీ చివరిసారిగా ఈ ఏడాది ఏప్రిల్‌లో తన అన్ని రకాల కార్ మోడళ్ల ధరల్ని పెంచింది.

# మీరు కారు కొనాలనుకుంటున్నారా?




దీని గురించి జనవరిలో ప్రకటన చేసింది. ఇది 1.1 శాతం మేర పెరిగిందని చెప్పుకొచ్చింది. ఇక మారుతీ సుజుకీ విక్రయాలు ఇటీవలి కాలంలో అక్టోబర్ నెలలో భారీగా పెరిగాయి. ఒక నెలలో అత్యధికంగా 1,99,217 యూనిట్లను ఆ నెలలో అమ్మడం రికార్డు. అంతకుముందు ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 19 శాతం ఎక్కువ.

ఈ కార్ మేకర్ బాటలోనే మరో దిగ్గజ కంపెనీ కూడా కీలక ప్రకటన చేసింది. జర్మనీకి చెందిన విలాసవంతమైన కార్ల తయారీ కంపెనీ ఆడి ఇండియా.. తమ వాహనాల ధరల్ని 2 శాతం మేర పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. ఈ కొత్త ధరలు జనవరి 1 నుంచే అమల్లోకి వస్తున్నట్లు పేర్కొంది. నిర్వహణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. సంస్థతో పాటే తమ డీలర్ల మనుగడ కోసం ఈ ధరల పెంపు తప్పట్లేదని ఆడీ ఇండియా అధిపతి బల్బీర్ సింగ్ ధిల్లాన్ వెల్లడించారు. ఈ ధరల పెంపు ప్రభావం కస్టమర్లపై వీలైనంత తక్కువగా ఉండేలా చూస్తామని అన్నారు. వీటి ధరల శ్రేణి రూ. 42.77 లక్షల నుంచి రూ. 2.22 కోట్ల మధ్యలో ఉంది.

# క్రెడిట్ కార్డు వాడుతున్నారా?



ప్రస్తుతం క్రెడిట్ కార్డు వాడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. బ్యాంకులు ఈజీగా జారీ చేస్తుండడంతో చాలా మంది వినియోగిస్తున్నారు. అయితే, ఆద మరిస్తే నష్టపోవాల్సి వస్తుంది. క్రెడిట్ కార్డు వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే. కచ్చితంగా తెలుసుకోండి.

క్రెడిట్ కార్డులు వినియోగం అనేది చాలా పెరిగింది. డెబిట్ కార్డుల కన్నా క్రెడిట్ కార్డుల ట్రాన్సాక్షన్లే ఎక్కువగా నమోదవుతున్నాయి. గత అక్టోబర్‌లో రికార్డు స్థాయికి చేరినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. బ్యాంకులు ఈజీగా కార్డులను జారీ చేస్తున్నాయి. వివిధ ఆఫర్లు అందిస్తుండడంతో చాలా మంది తీసుకుంటున్నారు. అయితే వినియోగదారులు కార్డులను నిర్వహించడంలో కొన్ని తెలియని తప్పులు చేయొచ్చు. అందువల్ల క్రెడిట్ కార్డుల వాడకంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

పిన్ నంబర్: మీ క్రెడిట్ కార్డును పిన్ నంబర్‌తో సహా వేరే వారికి ఇస్తే, వారు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో కార్డు పరిమితి మేరకు ఎంతైనా కొనుగోలు చేయవచ్చు. ఏటీఎంలో డబ్బులు విత్ డ్రా చేయవచ్చు. అలాగే, దుకాణాలు, రెస్టారెంట్లలో ట్రాన్సాక్షన్లు చేసినప్పుడు కార్డు పిన్ నంబర్ మీరే ఎంటర్ చేయాలి. పిన్ నంబర్ ఎవ్వరికి చెప్పకూడదు. దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంటుంది. పాస్‌వర్డ్: ఆన్‌లైన్ లాగిన్ వివరాలు, పాస్‌వర్డులు, సీవీవీ నంబర్ వంటి సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి. ఈ డేటా బయటి వారికి తెలిస్తే కార్డు దుర్వినియోగం కావచ్చు. ఆన్‌లైన్ చెల్లింపుల కోసం పబ్లిక్ నెట్‌వర్క్‌ను ఉపయోగించొద్దు. ప్రతి 3 నుంచి 6 నెలలకు మీ క్రెడిట్ కార్డు పిన్, ఆన్‌లైన్ లాగిన్ పాస్ వర్డ్‌ను మార్చేయాలి. రోజువారీ క్రెడిట్ లిమిట్: చాలా క్రెడిట్ కార్డు సంస్థలు తమ యాప్ లేదా ఆన్‌లైన్ ప్లాట్ ఫాం ద్వారా క్రెడిట్ కార్డుపై ట్రాన్సాక్షన్ లిమిట్ నిర్ణయించుకునే అవకాశాన్ని ఇస్తాయి. దేశీయ, విదేశీ ట్రాన్సాక్షన్లను నియంత్రించడం, రోజువారీ గరిష్ఠ వ్యయ పరిమితిని సెట్ చేసుకోవడం లాంటివి చేయవచ్చు. అవసరం మేరకు మాత్రమే లిమిట్ సెట్ చేసుకుంటే జరగబోయే నష్టాన్ని కొంత వరకు నివారించుకోవచ్చు.

క్రెడిట్ స్కోరు, స్టేట్‌మెంట్ తనిఖీ: మీ క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్, క్రెడిట్ స్కోరును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. వాటిలో తప్పులుంటే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. కార్డు ద్వారా రుణాలు తీసుకున్నవారు అన్ని ఈఎంఐలు చెల్లించేస్తా, క్లియరెన్స్ సర్టిఫికేట్ తీసుకోవాలి. భవిష్యత్తులో ఇది ఉపయోగపడుతుంది. కార్డు సమాచారం: బ్యాంకు అధికారిగా లేదా కస్టమర్ కేర్ పేరుతో ఎవరైనా మీకు కాల్ చేసినప్పటికీ కార్డు వివరాలు తెలియజేయకూడదు. అవసరమైతే మీరే నేరుగా కస్టమర్ కేర్‌కు కాల్ చేయాలి. కార్డు బ్లాక్: మీ కార్డుపై మోసపూరిత ట్రాన్సాక్షన్లు జరిగితే, మీ కార్డు జారీ సంస్థను సంప్రదించి కార్డును వెంటనే బ్లాక్ చేయించాలి. మొబైల్ యాప్ లేదా ఆన్‌లైన్ ప్లాట్ ఫాం ద్వారా కూడా ఆ పని చేయొచ్చు.

# ఏఐతో ఉద్యోగాలు పోతాయా?

ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ ఎంతటి ఆందోళనలు సృష్టించిందో తెలిసిందే. ఇది వచ్చిన మొదట్లో సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచింది. ఇక పలు రంగాలకు చెందిన ఉద్యోగాలు పోతాయని కూడా వాదన వినిపించింది. అయితే.. ఈ కృత్రిమ మేధతో ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందన్న ఆందోళనల నడుమ.. స్పెయిన్‌కు చెందిన ఒక మోడల్ ఏజెన్సీ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసింది. ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. ఉద్యోగాలు పోతాయనే భయాలు చాలా మందిలో ఉన్నాయి. టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల బాస్ ఎలాన్ మస్క్ వంటి టెక్ దిగ్గజాలు కూడా ఏఐతో మానవాళికి ముప్పు పొంచి ఉందని ఎప్పటి నుంచో హెచ్చరిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కంపెనీ



సీఈఓగా.. న్యూస్ రీడర్‌గా.. ఈ కృత్రిమ మేధను చాలా సంస్థలు ప్రయోగాత్మకంగా పరిశీలించాయి కూడా. ఇప్పుడు స్పెయిన్‌కు చెందిన ది క్లూలెస్ అనే %ూ×% మోడల్ ఏజెన్సీకి చెందిన రూబెన్ క్రూజ్ అనే ఒక వ్యక్తి ఐతానా లోపెజ్ అనే ఒక ఏఐ మోడల్‌ను రూపొందించారు. ఈ మోడల్ ఇప్పుడు పలు ఉత్పత్తులకు ప్రచారం చేస్తూ నెలకు దాదాపు రూ. 3 లక్షల నుంచి రూ. 9 లక్షల వరకు సంపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ మోడల్ గురించి రూబెన్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం మోడల్స్, ఇన్ఫ్లూయెన్సర్లతో యాడ్స్ రూపొందించేందుకు భారీగా ఖర్చు అవుతుంది. దీనితో పాటు వారితో వచ్చే క్రియేటివ్ సమస్యలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారంగానే ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేశాం. అయితే ఈ మోడల్ మాకు ఆదాయం కూడా తెచ్చిపెడుతోంది. మా ప్రకటనల్లో ఈ ఐతానాను చూసి.. చాలా మంది తమ ప్రొడక్ట్స్ ప్రచారం కోసం ఉపయోగించుకుంటున్నారు. ఇంకా.. తాము చెప్పినట్లుగానే పనిచేస్తుండటంతో ఐతానాకు కూడా డిమాండ్ పెరుగుతోంది' అని చెప్పారు. ఇక ఈ మోడల్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.24 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. చూసేందుకు అచ్చం యువతిలానే ఉండటంతో.. ఏఐ మోడల్ అని తెలియని చాలా మంది మాత్రం తమతో డేట్‌కు రావాలని ఇన్‌స్టాగ్రామ్‌లో మెసెజ్ పెడుతున్నారని తెలిపారు రూపెజ్. ఐతానా చేయాల్సిన యాడ్స్, ఫొటో షూట్స్‌కు సంబంధించి క్లూలెస్ టీమ్ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తుంది. దీని ఆధారంగా.. ఐతానా తన పని పూర్తి చేస్తుంది. ఇంకా.. ఐతానా వంటి మోడల్స్ భవిష్యత్తులో మరిన్ని వస్తే.. సెలబ్రిటీలు, మోడళ్లు, ఇన్ఫ్లూయెన్సర్ల ఆదాయానికి గండి కొట్టే ప్రమాదం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వీసా లేకుండా ఆ దేశంలోకి ఎంట్రీ



ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ ఎంతటి ఆందోళనలు సృష్టించిందో తెలిసిందే. ఇది వచ్చిన మొదట్లో సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచింది. ఇక పలు రంగాలకు చెందిన ఉద్యోగాలు పోతాయని కూడా వాదన వినిపించింది. అయితే.. ఈ కృత్రిమ మేధతో ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందన్న ఆందోళనల నడుమ.. స్పెయిన్‌కు చెందిన ఒక మోడల్ ఏజెన్సీ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసింది. ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. ఉద్యోగాలు పోతాయనే భయాలు చాలా మందిలో ఉన్నాయి. టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల బాస్ ఎలాన్ మస్క్ వంటి టెక్ దిగ్గజాలు కూడా ఏఐతో మానవాళికి ముప్పు పొంచి ఉందని ఎప్పటి నుంచో హెచ్చరిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కంపెనీ సీఈఓగా.. న్యూస్ రీడర్‌గా.. ఈ కృత్రిమ మేధను చాలా సంస్థలు ప్రయోగాత్మకంగా పరిశీలించాయి కూడా. ఇప్పుడు స్పెయిన్‌కు చెందిన ది క్లూలెస్ అనే %ూ×% మోడల్ ఏజెన్సీకి చెందిన రూబెన్ క్రూజ్ అనే ఒక వ్యక్తి ఐతానా లోపెజ్ అనే ఒక ఏఐ మోడల్‌ను రూపొందించారు. ఈ మోడల్ ఇప్పుడు పలు ఉత్పత్తులకు ప్రచారం చేస్తూ నెలకు దాదాపు రూ. 3 లక్షల నుంచి రూ. 9 లక్షల వరకు సంపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ మోడల్ గురించి రూబెన్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం మోడల్స్, ఇన్ఫ్లూయెన్సర్లతో యాడ్స్ రూపొందించేందుకు భారీగా ఖర్చు అవుతుంది. దీనితో పాటు వారితో వచ్చే క్రియేటివ్ సమస్యలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారంగానే ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేశాం. అయితే ఈ మోడల్ మాకు ఆదాయం కూడా తెచ్చిపెడుతోంది. మా ప్రకటనల్లో ఈ ఐతానాను చూసి.. చాలా మంది తమ ప్రొడక్ట్స్ ప్రచారం కోసం ఉపయోగించుకుంటున్నారు. ఇంకా.. తాము చెప్పినట్లుగానే పనిచేస్తుండటంతో ఐతానాకు కూడా డిమాండ్ పెరుగుతోంది' అని చెప్పారు. ఇక ఈ మోడల్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.24 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. చూసేందుకు అచ్చం యువతిలానే ఉండటంతో.. ఏఐ మోడల్ అని తెలియని చాలా మంది మాత్రం తమతో డేట్‌కు రావాలని ఇన్‌స్టాగ్రామ్‌లో మెసెజ్ పెడుతున్నారని తెలిపారు రూపెజ్. ఐతానా చేయాల్సిన యాడ్స్, ఫొటో షూట్స్‌కు సంబంధించి క్లూలెస్ టీమ్ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తుంది. దీని ఆధారంగా.. ఐతానా తన పని పూర్తి చేస్తుంది. ఇంకా.. ఐతానా వంటి మోడల్స్ భవిష్యత్తులో మరిన్ని వస్తే.. సెలబ్రిటీలు, మోడళ్లు, ఇన్ఫ్లూయెన్సర్ల ఆదాయానికి గండి కొట్టే ప్రమాదం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# 360 డిగ్రీల్లో మొదలైన ఆపరేషన్.. పలు దిక్కుల నుంచి డ్రిల్లింగ్

ఉత్తరాఖండ్‌లోని కూలిన సిల్క్యారా సొరంగంలో చిక్కుకున్న బాధితులు.. రెండు గంటల్లో వచ్చేస్తారు.. మూడు గంటల్లోగా వచ్చేస్తారు.. రేపటిలోగా వచ్చేస్తారు.. అనే మాటలే గత రెండు వారాలుగా వింటున్నాం. నిర్దిష్టంగా ఎంతకాలం పడుతుందో మాత్రం చెప్పలేని పరిస్థితి. వారు ప్రాణాలతో వస్తారా? అనే ఆశలు బాధిత కుటుంబాల్లో అడుగంటుతున్నాయి. తమ వారికోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. లోపలి చిక్కుకున్న ఓ కార్మికుడి తల్లి.. తన కుమారుడు సొరంగంలో ఉండిపోయాడని తెలిసినప్పటి నుంచి ఇంటిలో పొయ్యి వెలిగించలేదు.

ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో కూలిన సొరంగం శిథిలాల్లో చిక్కుకున్న కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలకు అడుగడునా అవాంతరాలు ఎదురవుతున్నాయి. రెండు వారాలుగా బాధితులు లోపలే ఉండిపోయారు. అన్ని సజావుగా సాగిపోతున్నాయి.. మరికొద్ది గంటల్లోనే వారంతా బయటపడతారని అనుకుంటున్న తరుణంలో ఊహించని ఆటంకంతో సహాయక చర్యలకు విఘాతం కలుగుతోంది. ఈ నేపథ్యంలో రెస్క్యూ బృందాలు కార్మికులను చేరుకోవడానికి అనేక దిశల నుంచి డ్రిల్లింగ్ చేస్తున్నాయి. ఆపరేషన్ ఆగిపోతున్నప్పుడు ఏకకాలంలో కార్మికుల శారీరక, మానసిక శ్రేయస్సును నిర్ధారించడంపై దృష్టి సారిస్తున్నారు. ఆగర్ యంత్రం బ్లేడ్లు శిథిలాల్లో చిక్కుకుపోవడంతో సోమవారం నుంచి మ్యానువల్‌గా తవ్వకాలు మొదలుపెట్టారు. మొత్తం 60 మీటర్ల లోతుకు వెళ్లాల్సి ఉండగా.. 48 మీటర్ల వరకూ సాఫీగా సాగింది. అనూహ్యంగా బ్లేడ్లు విరిగిపోయి.. డ్రిల్లింగ్ మిషన్ శిథిలాల్లో చిక్కుకుపోయింది. దీంతో మనుషుల ద్వారా సొరంగానికి సమాంతరంగా



తవ్వకాలు ప్రారంభించారు. ఢిల్లీ నుంచి ఇందుకు కోసం 11 మందితో కూడిన బృందాన్ని రప్పించారు. వీరిలో ఆరుగురు నిపుణులు కూడా ఉన్నారు. 800 మి.మీ. వెడల్పైన పైపు ద్వారా లోపలికి వెళ్లి శిథిలాలను తొలగిస్తారని రెస్క్యూ బృందం తెలిపింది. ఇద్దరు లేదా ముగ్గురు లోపలికి దిగి.. పైపుకు అడ్డుగా ఉన్న శిథిలాలను సామాగ్రి సాయంతో తొలగిస్తారు. వాటిని చక్రాల ఉండే వాహనం ద్వారా బయటకు తీసుకొస్తారు. మాన్యువల్ డ్రిల్లింగ్ చాలా శ్రమతో కూడుకున్నది. ఎలుకలు బొరియలు చేసినట్టు మైనింగ్ తవ్వకాలల్లో నైపుణ్యం కలిగిన ఈ నిపుణులు అడ్డుగా ఉన్న లోహ శిథిలాలను కూడా కత్తిరించగలరు. సమాంతర డ్రిల్లింగ్ ఆపరేషన్‌కు పదేపదే అడ్డంకులు ఎదురవుతున్నందున, రెస్క్యూ టీమ్‌లు నిలువు డ్రిల్లింగ్ ప్రణాళికను అమలులోకి తెచ్చాయి. ఈ ప్లాన్‌లో సొరంగం ముఖద్వారంలో 300 మీటర్ల పాయింట్ నుంచి క్షితిజ సమాంతరంగా డ్రిల్లింగ్ చేసి, ఆపై నిలువుగా 86 మీటర్ల దిగువకు డ్రిల్లింగ్ చేస్తారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మాజీ చీఫ్ హర్పాల్ సింగ్ మాట్లాడుతూ.. 31 మీటర్ల డ్రిల్లింగ్ పూర్తయిందని చెప్పారు. నిలువు డ్రిల్లింగ్ పద్ధతిలో ఒక పెద్ద సవాలు ఏమిటంటే, క్రస్ట్ లేదా టన్నెల్ పైకప్పు ద్వారా డ్రిల్ చేయడం. రెస్క్యూ టీమ్‌లు క్రస్ట్‌కు చేరుకున్న తర్వాత కొద్ది దూరం వరకు అడ్డంగా డ్రిల్ చేసి, ఆపై దాని కింద చిక్కుకున్న కార్మికులకు గాయాలు కాకుండా దాని ద్వారా డ్రిల్ చేయాలని ప్లాన్ చేస్తారు. ఆదివారం నుంచే నిలువు డ్రిల్లింగ్‌ను సట్లెజ్ జల్ విద్యుత్ నిగమ్ నిపుణులు చేపట్టారు. రెస్క్యూ బృందాలు బార్కోట్ నుంచి సొరంగం మరొక చివరలో చిక్కుకున్న కార్మికులను చేరుకోవడానికి ఆపరేషన్ ప్రారంభించాయి. అయితే ఇది చాలా కాలం పట్టే పద్ధతి. దాదాపు 480 మీటర్ల దూరం డ్రిల్ చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా నాలుగు పేలుళ్లు జరిగాయి. ఇప్పటి వరకు కేవలం 10 మీటర్లు మాత్రమే పూడ్చారు. సొరంగం ఎడమ వైపున మినీ టన్నెల్ నిర్మించాలనేది మరొక ప్రణాళిక. ఈ మినీ టన్నెల్ సిల్క్యారా టన్నెల్‌కు లంబంగా ఉంటుంది. విశ్వసనీయ మూలాల ప్రకారం.. ఈ టన్నెల్ 180 మీటర్ల పొడవు ఉంటుంది. నిర్మాణానికి 10 నుంచి 15 రోజులు పడుతుంది. దీనికి సంబంధించిన పనులు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి.

# భారత రాయబారిపై దాడికి యత్నించిన ఖలీస్థానీలు..

విదేశాల్లో ముఖ్యంగా కెనడా, అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లోని ఖలిస్థానీ మద్దతుదారులు రెచ్చిపోతున్నారు. భారత రాయబార కార్యాల యాలు,సిబ్బంది, హిందూ ఆలయాలను టార్గెట్ చేసుకున్న ఘటనలు జరుగుతున్నాయి. తాజాగా, సిక్కు మత ప్రబోధకుడు గురు నానక్ జన్మదినం గురు పూరబ్ సందర్భంగా అమెరికాలోని భారత రాయబారి.. అక్కడ ఓ గురుద్వారాను సందర్శించారు. ఈ సమయంలో ఆయనకు ఊహించని అనుభవం ఎదురయ్యింది. అక్కడ ఖలిస్థాన్ మద్దతుదారులు ఆయనను చుట్టిముట్టి.. సంధుపై దాడికి ప్రయత్నించారు.

అమెరికాలో ఖలీస్థానీ మద్దతుదారులు మరోసారి రెచ్చిపోయారు. న్యూయార్క్ గురుద్వారా వద్ద భారత రాయబారి తరంజిత్ సింగ్ సంధుపై దాడికి తెగబడ్డారు. గురునానక్ జయంతిని పురస్కరించుకుని లాంగ్ ఐలాండ్‌లోని హిక్స్‌విల్లే గురుద్వారాను తరంజిత్ సింగ్ సందర్శించారు. ఈ సమయంలో ఖలిస్థానీ నిరసనకారులు ఆయనను చుట్టుముట్టి భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు ప్రారంభించారు. కెనడాలో హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు పథకం పన్నారని.. గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. సంధు, ఖలిస్థానీ నిరసనకారుల మధ్య జరిగిన



వాగ్వాదానికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. తాను సేవ (సేవ) కోసం గురుద్వారాను సందర్శించినట్టు నిరసనకారులకు రాయబారి చెప్పడంతో వీడియో ప్రారంభమవుతుంది. ఒక నిరసనకారుడు పంజాబీలో.. 'హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు నువ్వే బాధ్యుడివి. పన్నూన్‌ను చంపడానికి కుట్ర చేశారు' అని అరవడం వినిపిస్తోంది. అక్కడున్న మరికొందరు పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. సంధును వెంబడించిన నిరసనకారులు.. 'ఎందుకు సమాధానం చెప్పరు?' అని అడగడం వినబడుతోంది. ఖలిస్థాన్ రిఫరెండం విఫలం, గురుపత్వంత్ హత్యకు కుట్రలో భారత పాత్ర గురించి నిరాధారమైన ప్రశ్నలతో తరంజిత్ సింగ్ సంధును ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించారు. హిక్స్‌విల్లే గురుద్వారా ద్వారా వద్ద ఖలిస్థాన్ మద్దతుదారుల నిరసనలో హిమ్మత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు.

కాగా, ఈ ఘటన గురించి ప్రస్తావించకుండానే తరంజిత్ సింగ్ సంధూ.. తాను హిక్స్‌విల్లే గురుద్వారాను సందర్శించినట్టు ట్వీట్ చేయడం గమనార్హం. 'లాంగ్ ఐలాండ్‌లోని గురునానక్ దర్బార్‌లో జరుపుకున్న గురుపూరబ్ వేడుకల్లో ఆఫ్ఘనిస్థాన్ సహా స్థానిక సంగత్‌లో చేరడం సంతోషంగా ఉంది.. గురునానక్ కీర్తనలు పాడి.. నానక్ బోధించిన ఐక్యత, సమానత్వం శాశ్వతమైన సందేశం గురించి మాట్లాడారు.. వేడుకల్లో పాల్గొన్న అందరూ ఆశీర్వాదాలను కోరుకున్నారు' అని పేర్కొన్నారు.

కాగా, గత జూన్ 8న కెనడాలోని బ్రిటిష్ కొలంబియాలో ఖలీస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపారు. ఈ హత్య జరిగిన రెండు నెలల తర్వాత కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో.. నిజ్జర్ హత్యలో భారతీయ ఏజెంట్ల పాత్ర ఉందని ఆరోపించడం ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన వివాదానికి దారితీసింది. ఈ ఆరోపణలను కొట్టిపారేసిన భారత్.. కెనడా ప్రధాని వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టింది. తాము దర్యాప్తును తోసిపుచ్చడం లేదని,కెనడా తన ఆరోపణలకు మద్దతు ఇచ్చే సాక్ష్యాలను అందించాలని డిమాండ్ చేసింది. ఇటీవల, అమెరికాలో సిఖ్ ఫర్ జస్టిస్ చీఫ్ గురుపత్వంత్ సింగ్ హత్య కుట్రను ఎఫ్‌బీఐ అధికారులు భగ్నం చేశారు.

# పంట సాగు చేస్తే ఎకరాకు రూ.లక్ష ఉచితంగా ఇస్తారు..



**ఆంధ్రప్రదేశ్:** ప్రభుత్వం రైతుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు ప్రోత్సాహకాలను అందిస్తోంది. రాష్ట్రంలో మునగ సాగు చేసే రైతులకు ఆర్థికంగా సహాయం చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. డ్వామా ద్వారా ఎకరాకు రూ.1,00,828 వరకు ఉచితంగా ఇస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మునగ సాగుతో లాభాలు పొందండి. మరిన్ని వివరాల కోసం మీ మండలంలోని ఉపాధి హామీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు వివిధ ప్రోత్సాహకాలను అందిస్తోంది. వ్యవసాయ పరికరాలతో పాటుగా పంటను బట్టి సాగుకు సాయం అందిస్తోంది. రాష్ట్రంలో ప్రభుత్వం మునగ సాగు చేసే రైతులకు సాయం చేస్తోంది. ఆరోగ్యానికి మేలు చేసే పంట కావడంతో ఎక్కువ మంది రైతులు సాగు చేసేందుకు ప్రోత్సాహం అందిస్తోంది. డ్వామా ద్వారా తోటల పెంపకం, వాటిని కాపాడటానికి డబ్బులు ఇస్తోంది. ఇటీవల కాలంలో రైతులు మునగ సాగు వైపు ఆసక్తి చూపుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం రాయితీలు ఇస్తోంది. రెండేళ్ల పాటూ తోట నిర్వహణకు ఎకరాకు రూ.1,00,828 వరకు ఇస్తోంది.. ఈ డబ్బును ఉచితంగానే ఇస్తోంది.

రైతులు తమ పొలంలో 25 సెంట్ల నుంచి ఒక ఎకరా, ఐదు ఎకరాల వరకు మునగను సాగు చేయొచ్చు. ఈ మేరకు డ్వామా ఉపాధి హామీ పథకం కింద డబ్బులు ఇస్తుంది. రైతులు దీనిని పూర్తిస్థాయి పంటగా సాగు చేయాలి.. అలాగే ఒక ఎకరాకు 448 మునగ మొక్కలు నాటాలి. రైతులు పొలంలో మొక్కలు నాటడానికి గుంతలు తీయడంతో పాటుగా ఎరువులు వేయడానికి, మునగ తోటలో వేరే పంటలు వేయడానికి.. ఇలా రెండేళ్ల పాట తోటను చూసుకునేందకు ప్రభుత్వం సాయం చేస్తుంది. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రైతులు వారి పొలం భూమి పాస్ బుక్ జీరాక్స్, ఉపాధి హామీ జాబ్ కార్డు జీరాక్ తీసుకోని మండల ఉపాధి హామీ కార్యాలయం లేదా లేదా గ్రామంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌కి అందజేస్తే ఈ ప్రాసెస్ మొత్తం చేస్తారని అధికారులు చెబుతున్నారు.

గతంలో మునగ సాగుపై రైతులు అంతగా ఆసక్తి చూపలేదు. కానీ ఇప్పుడు మునగ సాగుకు రైతులు ముందుకు వస్తున్నారు. మునగ కాయలు, ఆకులు, ఆకు పొడిని ప్రజలు ఎక్కువగా వాడుతున్నారు. దీనితో మునగ సాగు లాభదాయకమని అధికారులు చెబుతున్నారు. ఆకులు, విత్తనాలు, కాయలు అన్నీ ఉపయోగించి డబ్బు సంపాదించవచ్చు అని సూచిస్తున్నారు. పొడిని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయవచ్చు అంటున్నారు.. ఇలా రైతులు ఆదాయం పొందవచ్చంటున్నారు.

## కీలకమైన కాజ్‌వే రెడీ..

**ఆంధ్రప్రదేశ్:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కీలకమైన కాజ్‌వే పనులు పూర్త య్యాయి. ఈ మేరకు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చేతుల మీదుగా లింగాల బ్రిడ్జిని ప్రారం భోత్సవం నిర్వహిస్తున్నారు. మున్నేరు వరదల కారణంగా కాజ్‌వే దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయాయి. రూ.1.90 కోట్లతో శాశ్వత మరమ్మతులు చేపట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు స్థానికులతో పాటుగా జగ్గయ్యపేటలోని సిమెంటు కంపెనీలకు చాలా కీలకమైనది.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య లింగాల కాజ్‌వే చాలా కీలకమైనది.. ఈ లింగాల కాజ్‌వే తెలుగు రాష్ట్రాలను కలుపుతుంది. అయితే నేటి నుంచి మళ్లీ కాజ్‌వే పై నుంచి వాహనాలు సాఫీగా ప్రయాణించనున్నాయి. ఈ కాజ్‌వేకు శాశ్వత మరమ్మతులు పూర్తి కావడంతో మొత్తం రూ.1.90 కోట్లతో ఈ మరమ్మతులు చేశారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఆర్ అండ్ బీ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కాజ్‌వే మరమ్మతుల సమస్య ఎన్నో ఏళు ్లగా ఉంది.. మొత్తానికి ఆ సమస్య తీరడంతో స్థానికంగా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గతేడాది తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తాయి.. ఈ క్రమంలో మున్నేరు వరదల కారణంగా లింగాల కాజ్‌వే దెబ్బతినిన సంగతి తెలిసిందే. దీంతో తెలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.. స్థానికులు చాలా ఇబ్బందిపడ్డారు.. రవాణాకు ఇబ్బందులు తప్పలేదు. అంతేకాదు జగ్గయ్యపేటలో ఉన్న సిమెంటు కంపెనీలకు ముడి సరుకు చేర్చడం కష్టతరంగా మారింది. తెలంగాణ వైపుకు వెళ్లడం కూడా ఇబ్బందిగా మారింది. ఆ సమీపంలోని వత్సవాయి మండలంలోని కొన్ని ఊర్ల జనాలు



జగ్గయ్యపేటకు వెళ్లలేని పరిస్థితులు ఎదురయ్యాయి. ఈ రోడ్డులో నుంచి ఆర్టీసీ బస్సులు కూడా తిరిగేవి.. స్థానికులు కాజ్‌వే మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు.

ఈ సమస్యపై జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వెంటనే స్పందించారు.. సిమెంటు కంపెనీల యజమానులతో మాట్లాడి.. వారి సహాయంతో ఆ రోడ్డును తాత్కాలికంగా బాగు చేయించారు.. కాకపోతే చిన్న వాహనాలు వెళ్లేలా మాత్రమే ఆ రోడ్డును వేశారు. అయితే ఆ రోడ్డు కొంతకాలానికి మళ్లీ గుంతలమయంగా మారి పాడైపోవడం తో జనాలు మళ్లీ ఇబ్బందిపడ్డారు. అప్పుడు ఈ కాజ్‌వేకు శాశ్వతంగా మరమ్మతులు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మళ్లీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య రంగంలోకి దిగారు.. ఈ సమస్యకు పరిష్కారం గురించి ఆలోచించారు.

ఆ వెంటనే ఈ రోడ్డుకు శాశ్వతంగా మం ్మతులు చేయించారు.. ఏకంగా రూ.1.90 కోట్లు మంజూరు చేశారు. జూన్‌లో కాంట్రా క్టర్ పనులు ప్రారంభించగా.. జులై నెలాఖ రుకు పనులు ముగింపు దశకు వచ్చాయి. స్లాబ్ కల్వర్టుల నిర్మాణం కూడా పూర్తి కావ డంతో ఇవాళ ప్రారంభిస్తున్నారు. జగ్గయ్యపేట సమీపంలో ఉన్న సిమెంటు పరిశ్రమల ముడి సరకు రవాణాకు ఈ రోడ్డు చాలా కీలకమని చెబుతారు. అంతేకాదు ఆ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా ముఖ్యమైన రోడ్డు.. ఇంతకాలం వారంతా ఇబ్బందిపడ్డారు.. మొత్తానికి సమస్యను పరిష్కరించడంతో ఊపిరి పీల్చుకున్నారు. మళ్లీ సమీప గ్రామాలతో పాటుగా రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలకు లైన్ క్లియర్ అయ్యింది.

## ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

### ఒక్కో విద్యార్థికి నెలకు రూ.3,300.. కీలక నిర్ణయం

**ఆంధ్రప్రదేశ్:** ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలోని మెస్‌ల నిర్వహణ బాధ్యతలను అక్షయపాత్ర సంస్థకు అప్పగించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదిక సమర్పించగా.. ఆ తర్వాత ఈ నిర్ణయానికి వచ్చారు.. ఆంధ్రప్రదేశ్ ట్రిపుల్ ఐటీల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా రాజీవ్ గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) ఆధ్వర్యంలో ఉన్న ట్రిపుల్ ఐటీల్లో మెస్‌ల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రిపుల్ ఐటీల్లో మెస్‌ల బాధ్యతల్ని అక్షయపాత్రకు అప్పగించారు. కడప జిల్లా ఇడుపులపాయ, ప్రకాశం జిల్లా ఒంగోలు, ఏలూరు జిల్లా నూజివీడు, శ్రీకాకుళం క్యాంపస్‌లలో అక్షయపాత్ర విద్యార్థులకు భోజనం అందిస్తుంది.

ట్రిపుల్ ఐటీ మెస్‌లలో భోజనం సరిగా పెట్టడం లేదని ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ట్రిపుల్ ఐటీ మెస్‌లలో భోజనం సరిగా లేదని విద్యార్థులు చాలాకాలంగా ఫిర్యాదు చేశారు. మెస్ నిర్వమించే తీరు సరిగా లేదని ఆరోపించారు. నూజివీడు క్యాంపస్‌కు మంత్రి పార్థసారథి వెళ్లి మరీ పరిశీలించారు.. కానీ ఆ తర్వాత కూడా మార్పు లేదని విద్యార్థులు ఆరోపించారు.. నిరసనలు తెలిపారు. ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో మెస్‌ల నిర్వహణ, ఫుడ్ బాలేదని విద్యార్థులు చెప్పడంతో ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది.. ఆ తర్వాత వారి సూచన మేరకు ప్రభుత్వం మెస్‌ల బాధ్యతల్ని అక్షయపాత్రకు అప్పగించింది. అంతేకాదు ఈ కమిటీ ఒక్కో విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించేందుకు రోజుకు రూ.116.67 చెల్లించాలని సూచనలు చేసింది. ఆ తర్వాత వారి సూచన మేరకు ప్రభుత్వం మెస్‌ల బాధ్యతల్ని అక్షయపాత్రకు అప్పగించింది.

ఏపీ ప్రభుత్వంవిద్యార్థులకు అక్షయపాత్ర ద్వారా భోజనం అందించనుంది. అక్షయపాత్ర టిఫిన్, రెండు పూటలా భోజనం, స్నాక్స్ అందించినందుకు గాను ప్రభుత్వం రోజుకు ఒక్కో విద్యార్థికి రూ.110 చెల్లిస్తుంది.. ఈ లెక్కన నెలకు దాదాపు రూ.3,300 చెల్లిస్తారు. ఈ మేరకు అక్షయపాత్ర ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో వంట పరికరాలు ఏర్పాటు చేసుకునేందుకు రూ.3 కోట్లు కేటాయించింది. అయితే అక్షయపాత్ర శాకాహార భోజనం మాత్రమే అందిస్తుంది కాబట్టి.. విద్యార్థులకు వారానికి ఐదు కోడిగుడ్లు, ఒక రోజు మాంసాహారం ట్రిపుల్‌ఐటీలో ప్రత్యేకంగా వండిస్తారు. ఈ మేరకు ఆర్జీయూకేటీతో అక్షయపాత్ర ఇవాళ ఒప్పందం చేసుకుంది. ఇదిలా ఉంటే అక్షయపాత్రకు టెండర్లు లేకుండా ట్రిపుల్ ఐటీ మెస్ బాధ్యతలు అప్పగించడంపై కొందరు కోర్టుకు వెళ్లారు.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.. కోర్టు ఎలా స్పందిస్తుందన్నది చూడాలి.

## చీమలతో ఆరు రకాల వంటకాలు.. చట్నీ చాలా ఫేమస్

**ఆంధ్రప్రదేశ్:** గిరిజనులు పుల్లేరు చీమలతో విభిన్న వంటకాలు చేస్తున్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని ప్రాంతాల్లో లభించే ఈ చీమలతో వీరు సూప్, కూర, పచ్చడి వంటి ఆరు రకాల వంటలు చేస్తారు. వీటిని తినడం ఆరోగ్యానికి మంచిదని వారు నమ్ముతారు. ఒడిశాలోని మయూర్‌భంజ్‌లో ఎర్ర చీమలతో చేసే 'కై చట్నీ'కి జీఐ ట్యాగ్ కూడా లభించిన సంగతి తెలిసిందే. ఈ చట్నీ దగ్గు, జలుబు వంటి సమస్యలకు ఉపశమనం కలిగిస్తుందట.

చీమలతో వంటలేంటి.. ఆరోగ్యానికి మంచిదేంటనే కదా మీ అనుమానం. మీరు వింటున్నది నిజమే.. అక్కడి జనాలు చీమల్ని తింటారు. ఇదేందయ్యా అని షాకవ్వకండి.. మీరు వినేది నిజమే. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన ప్రాంతాలైన పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేట ప్రాంతంలో ప్రజలు చీమల్ని లొట్టలేసుకుంటూ తింటారు. సీతంపేట, పాలకొండ ప్రాంతంలో చెట్ల ఆకులపై పుల్లేరు చీమలు గూడులు కడతాయి.. ఈ చీమలు కుడితే భరించలేని మంట వస్తుంది. కానీ గిరిజనులు ఈ చీమల్ని పట్టుకుని వండుకుని తింటారు.. అంతేకాదు వీళ్లకు చాలా రెసిపీలు కూడా వచ్చని చెబుతున్నారు.

ప్రతి ఏటా ఏప్రిల్, మే, జూన్, జులై, ఆగస్టు



నెలల్లో గిరిజనులు పుల్లేరు చీమల్ని పట్టుకుంటారు. అయితే ఆ తర్వాత నుంచి ఈ చీమలు రెక్కలు వచ్చి ఎగిరిపోతాయని గిరిజనులు చెబుతున్నారు. వీరు చెట్లపై ఉండే చీమల గూళ్లను సేకరించి మంట పెడతారు.. వాటిలో చీమల్ని, గుడ్లను వేరు చేస్తారట.. ఆ చీమల్ని వండుకుని తింటారట. మన్యంలో గిరిజనులు పుల్లేరు చీమలను సేకరించి.. వాటితో ఆరు రకాల వంటలు చేస్తున్నారట. చీమలతో సూప్.. కూర, సాంబారు, పచ్చడి, సూప్, వేపుడు, పప్పు వంటివి వండుకుని తింటున్నారట. కొంతమంది మాత్రం చీమల గుడ్లతో సహా పచ్చిగా తింటున్నారట. ఈ చీమల్ని తినడం ఆరోగ్యానికి కూడా మంచిదని చెబుతున్నారు. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు ఈ చీమల వంటల్ని ఇష్టంగా తింటారు. మన్యం ప్రాంతంలోని గిరిజనుల జీవన విధానం, సంస్కృతి, ఆహారపు అలవాట్లు ప్రత్యేకంగా ఉంటాయి.

పార్వతీపురం మన్యం జిల్లాకు సరిహద్దులో ఉండే ఒడిశాలో కూడా ఎర్ర చీమలతో చట్నీ చేస్తుంటారు గిరిజనులు. మయూర్‌భంజ్ జిల్లాలో చేసే చట్నీకి గతేడాది జీఐ ట్యాగ్ లభించింది. 'కై చట్నీ'గా పిలిచే ఈ వంటకంలో పోషకాలు, ఔషధ గుణాలు ఉన్నాయని చెబుతుంటారు. ఒడిశాలోని మయూర్‌భంజ్ అడవుల్లో దొరికే చీమలతో పచ్చడి చేస్తారు. అడవిలో ఈ ఎర్ర చీమలను పట్టుకుని వచ్చిన తర్వాత గిరిజనులు వీటిని దంచి పొడి చేసి ఎండబెడతారట. అవి బాగా ఎండిన తర్వాత అల్లం, వెల్లుల్లి, ఉప్పు, మిరపకాయలు కలిపి మిక్స్ చేసి చట్నీగా తయారు చేస్తారట. ఈ పచ్చడిని తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో లాభాలున్నాయంటున్నారు. గిరిజనులు ఈ చీమలను పట్టి, వాటితో చట్నీ చేసి అమ్ముతారు. ఈ పచ్చడి తింటే దగ్గు, జలుబు, శ్వాస సంబంధిత సమస్యలు, అలసటను తగ్గిస్తుంది అంటున్నారు. ఎర్ర చీమల చట్నీ తింటే కడుపులోని చెడు బ్యాక్టీరియాతో పోరాడుతుందని, రోగనిరోధక శక్తిని పెంచుతుంది వాదనలు కూడా ఉన్నాయి.

## పేకాడుతూ దొరికిపోయిన మహిళలు..

**విశాఖపట్నం:** లలితానగర్ ఏరియాలో పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళ లను పోలీసులు అరెస్టు చేశారు. ఒక వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి ఆరుగుర్ని అదుపులోకి తీసుకుని.. రూ.22 వేలు సీజ్ చేశారు. ఆ మహిళల్లో ఒకరి భర్తే పోలీసులకు ఫిర్యాదు చేయడం చర్చనీయా ంశం అయ్యింది. ఈ ఘటన స్థానికంగా హాట్ చర్చనీయాంశమైంది. వీరు కొంతకాలంగా అక్కడ పేకాడు తున్నట్లు తెలుస్తోంది.. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

లలితానగర్ ప్రాంతంలో కొందరు మహిళలు జూదం ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే నాలుగో పట్టణ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు కలిసి దాడి చేసి ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుంచి రూ. 22 వేలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలంరేపింది. అయితే ఈ మహిళలు తరచూ వారి ఇళ్లలో పేకాట ఆడుతున్నట్లు తెలుస్తోంది.

కొంతకాలంగా మహిళలు పేకాట ఆడుతున్నట్లు స్థానికంగా ఉండే ఓ వ్యక్తి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో ట్విస్ట్ ఏంటంటే.. ఆ పేకాట ఆడుతున్నవాళ్లలో ఓ మహిళ భర్త పోలీసులకు గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశారట. తన భార్య రోజూ జూదం ఆడుతున్నట్లు పోలీసులకు చెప్పారట. ఆ తర్వాత ఆయనే పోలీస్ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయడంతోనే నాలుగో పట్టణ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి అరెస్ట్ చేశారు. ఈ పేకాట ఎపిసోడ్ స్థానికంగా సంచలనంగా మారింది. ఆడవాళ్లు పేకాట ఆడటం కామన్ అనుకున్నా.. వారిలో ఒకరి భర్త ఫిర్యాదు చేయడం ఇప్పుడు హాట్‌టాపిక్ అయ్యింది.

విశాఖపట్నంలో కొంతకాలంగా ఈ మహిళలు పేకాట ఆడుతూ పోలీసులకు చిక్కారు. వీరు గత కొంతకాలంగా ఒక బిల్డింగ్‌లో మినీ పేకాట క్లబ్ నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయట. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేకాట ఆడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. గతంలో కూడా ఇదే బిల్డింగ్‌లో పేకాట ఆడుతున్న మహిళలను పోలీసులు హెచ్చరించి వదిలేసినట్లు తెలుస్తోం ది. సాధారణంగా సరదాగా ఇళ్లలో పేకాట ఆడుకుంటారు.. కానీ వీళ్లు డబ్బులతో ఆడుతున్నట్లు తేలింది.

ఏపీ పోలీసులు ఇటీవల కాలంలో డ్రోన్ సాయంతో పేకాట రాయుళ్లు, మందుబాబులో ఆటకట్టిస్తున్నారు.. పలు జిల్లాల్లో పోలీసులకు దొరక్కుండా.. ఎక్కడో దూరంగా పొలాల్లో, దూరంగా ఉండే బహిరంగ ప్రదేశాల్లో పేకాట ఆడుతున్నారు. అయితే పోలీసులు డ్రోన్ అలా పైకి ఎగరేయగానే.. పేకాటరాయుళ్లు ఇలా దొరికిపోతున్నారు.

## టీటీడీలో కొత్తగా ఉద్యోగాలు..

**తిరుపతి:** టీటీడీలో ఉద్యోగాల భర్తీపై ఈవో జే శ్యామలరావు దృష్టి సారించారు. ఈ మేరకు కీలక సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా స్విమ్స్‌లో పారామెడికల్ సిబ్బంది నియామకం, ఇంజినీరింగ్ విభాగంలో 57 ఉద్యోగాల భర్తీకి పరీక్ష నిర్వహణపై అధికారులతో ఆయన చర్చించారు. ఇటు టీటీడీ రవాణా విభాగం జీఎం శేషారెడ్డిని ఐటీ ఇంఛార్జ్ పదవి నుంచి తొలగించి.. ఫణికుమార్ నాయుడును నియమించారు.

టీటీడీలో ఉద్యోగాల భర్తీపై ఫోకస్ పెట్టారు ఈవో జే శ్యామలరావు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. దాదాపు ఐదు గంటలపాటు వివిధ విభాగాల అధికారులతో పెండింగ్‌లో ఉన్న పనులపై చర్చించారు. 12 ముఖ్యమైన విభాగాల గురించి మాట్లాడి పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. స్విమ్స్ ఆసుపత్రిలో సిబ్బంది నియామకం, ఇంజినీరింగ్ విభాగంలో ఉద్యోగాల భర్తీ, దేవస్థానంలో ఖాళీల భర్తీ వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. స్విమ్స్ ఆసుపత్రిలో 128 మంది పారా మెడికల్ సిబ్బందితో పాటు రిజిస్ట్రార్ స్థాయి అధికారులను నియమించాలని గతంలో నిర్ణయించారు. ఈ నియామక ప్రక్రియను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై చర్చ జరిగింది.

వీటితో పాటుగా ఇంజినీరింగ్ విభాగంలో 57 ఉద్యోగాల కోసం 37,121 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరికి పరీక్ష నిర్వహించడానికి ప్రశ్నాపత్రం తయారు చేసి త్వరలో పరీక్ష నిర్వహిస్తారు. దేవస్థానంలోని ముఖ్యమైన విభాగాల్లో ఖాళీలను శాశ్వత, తాత్కాలిక పద్ధతుల్లో భర్తీ చేయడానికి హైదరాబాద్‌లోని ఆయాస్కి అనే సంస్థ కొన్ని సూచనలు చేసింది. గతంలో టీటీడీ ఈవోగా పనిచేసిన రమేష్ కుమార్ ఈ అంశంలో టీటీడీకి సూచనలు చేస్తున్నారు. ఆరుగురు సభ్యుల కమిటీ దేవస్థానంలోని ఆయా విభాగాల్లో ఎలాంటి ఉద్యోగులు ఉండాలి, వారి పనితీరు ఎలా ఉండాలి అనే విషయాలపై నివేదికను సమర్పించినట్లు సమాచారం.

మరోవైపు టీటీడీ ఈవో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రవాణా విభాగం జీఎంగా పనిచేస్తున్న శేషారెడ్డిని ఐటీ ఇంఛార్జ్ పదవి నుంచి తొల గించారు. ఆయన స్థానంలో ఫణికుమార్ నాయుడును నియమించారు.. ఆయన గతంలో అటవీశాఖలో డిప్యుటేషన్‌పై పనిచేశారు. గత ప్రభుత్వంలో నిబంధనలు పాటించకుండా ఐటీ జీఎంగా సందీప్‌రెడ్డిని తీసుకున్నారు. అర్హత లేకున్నా తీసుకున్నారని గుర్తించి ఆయనను తొలగించారు. కానీ ఆయనకు జీతం మాత్రం ఇంకా అందుతూనే ఉంది.. ఆయన ప్రస్తుతం బర్డ్ ఆసుపత్రిలో కంప్యూటర్ విభాగంలో పనిచేస్తున్నారు. సందీప్‌రెడ్డి భవితవ్యంపై నిర్ణయం తీసుకునేందుకు ముగ్గురు అధికారులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.



## ఉచిత బస్సు పథకం.. ఆ రూట్‌లో డబ్బులు కట్టాల్సిందే

**ఆంధ్రప్రదేశ్:** ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ వంటి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు, ఆధార్ లేదా ఓటర్ కార్డును గుర్తింపుగా చూపించాలి. ఈ పథకం ద్వారా ఆర్టీసీపై భారం పడుతుందని అంచనా వేస్తున్నారు, దీనికి అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది... కాకపోతే చిన్న అప్డేట్ వచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తోంది.. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15వ తేదీన ఈ పథకం ప్రారంభించనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఏ, ఏ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చు.. ఏ, ఏ కార్డుల్ని గుర్తింపు కార్డులుగా పరిగణిస్తారో క్లారిటీ ఇచ్చింది. అయితే తాజాగా ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఒక్క రూట్‌లో మాత్రం ఉచిత బస్సు ప్రయాణం వర్తించదని చెప్పారు. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదని క్లారిటీ ఇచ్చారు. ఉచిత బస్సు సౌకర్యం ఘాట్ రోడ్డులో రాకపోకలు కొనసాగించే బస్సుల్లో ఉండదంటున్నారు. వాస్తవానికి ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా మహిళలు ఉచితంగా ప్రయాణించొచ్చు.. కానీ, తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే సప్తగిరి ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు వర్తించదు.

ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని ద్వారకా తిరుమలరావు తెలిపారు. జీరో టికెట్ విధానం అమలు చేస్తామని.. జిల్లాల మధ్య కూడా ఉచితంగా ప్రయాణిం చవచ్చని ఆయన చెప్పారు. బస్సుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉందని, అందుకు తగ్గట్టుగా బస్సులను సిద్ధం చేశామన్నారు. త్వరలో పల్లె వెలుగు ఏసీ, సిటీ ఆర్డినరీ ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల సంస్థపై భారం పడుతుందని చెప్పారు. రోజూ 89 లక్షల మంది ఆర్టీసీలో ప్రయాణిస్తారని చెప్పుకొచ్చారు. ఆర్టీసీ బస్సుల్లో ట్రాన్స్ జెండర్లు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆధార్ లేదా గుర్తింపు కార్డు చూపించాలని సూచించారు. భవిష్యత్తులో స్మార్ట్ కార్డులు ఇచ్చే ఆలోచనలో ఉందన్నారు. ప్రస్తుతం 15 లక్షల మంది మహిళలు ఆర్టీసీలో ప్రయాణిస్తున్నారని.. ఉచిత ప్రయాణం వల్ల ఈ సంఖ్య 26 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామన్నారు.

ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలోని మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ మేరకు పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ అవకాశం ఉంది. ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను గుర్తింపు కార్డులుగా చూపిస్తే సరిపోతుంది. రాష్ట్రంలో ఎక్కడినుంచైనా ఎక్కడి కైనా ఈ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు.. వయోపరిమితి లేదు. రాష్ట్ర సరిహద్దుల వరకు మాత్రమే ఈ ఉచిత ప్రయాణం వర్తిస్తుంది. దీని వల్ల ప్రభుత్వంపై ఏడాదికి రూ.1,950 కోట్ల భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఆర్టీసీకి ఉన్న మొత్తం బస్సుల్లో 74 శాతం అంటే 6,700 బస్సుల్ని ఉచిత బస్సు ప్రయాణం కోసం కేటాయించారు. భవిష్యత్తు అవసరాల కోసం త్వరలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

## ఏకంగా లారీనే ఎత్తుకెళ్లిన దొంగలు..

**కాకినాడ:** జిల్లాలో లారీ చోరీ ఘటన కలకలం రేపింది. డెయిరీ ఫారమ్ సెంటర్‌కు చెందిన అప్పారావు లారీని భువనేశ్వర్‌కు పంపేందుకు పిఠాపురంలో పార్క్ చేసి తాళం డ్రైవర్ రమణకు ఇచ్చారు. మరుసటి రోజు ఉదయం చూస్తే లారీ కనిపించకుండా పోయింది. పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా గొల్లప్రోలు టోల్‌ప్లాజా వద్ద గుర్తించారు. తుని వద్ద లారీని వదిలి ఆయిల్ ప్యాకెట్లు దోచుకెళ్లినట్లు పోలీసులు గుర్తించి దర్యాప్తు చేస్తున్నారు.

లారీలో దాదాపు రూ.28 లక్షల విలువైన నూనె ప్యాకెట్లు ఉన్నాయి. కాకినాడ డెయిరీ ఫారమ్ సెంటర్‌కు చెందిన లారీ యజమాని దగ్గు అప్పారావు ఒక ఆయిల్ కంపెనీ నుంచి సన్‌ఫ్లవర్ నూనె ప్యాకెట్లను లోడ్ చేయిం చారు. అక్కడి నుంచి ఒడిశాలోని భువనేశ్వర్‌కు వెళ్లాలి.. ఆయన లారీని పిఠాపురంలోని కుంతీ మాధవస్వామి ఆలయం దగ్గర పార్క్ చేసి.. డ్రైవర్ నాళం రమణకు లారీని అప్పగించిన తర్వాత అప్పారావు తిరిగి వెళ్లిపో యారు. బుధవారం ఉదయం రమణ ఒడిశా వెళదామని లారీ దగ్గరకు వచ్చి చూసేసరికి లారీ అక్కడ లేదు.

లారీ కనిపించకపోవడంతో షాకైన రమణ.. వెంటనే యజమాని అప్పారావుకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు ఏం జరిగిందో ఆరా తీశారు.. లారీ యజమాని అప్పారావు జరిగిందంతా చెప్పారు. వెంటనే పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలి ంచగా.. గొల్లప్రోలు టోల్‌ప్లాజాను ఆ లారీ దాటుకుని వెళ్లినట్లు తేల్చారు. మంగళవారం అర్ధరాత్రి 1.27 గంటల సమయంలో టోల్‌ప్లాజాను దాటి వెళ్లడం కనిపించింది. కాకినాడ పోలీసులు వెంటనే విశాఖ పట్నం వైపు పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇచ్చారు.

ఇంతలో తుని నేషనల్ హైవేపై లారీ ఉన్నట్లు పిఠాపురం పోలీసులకు సమాచారం వచ్చింది. పోలీసులు లారీ దగ్గరకు వెళ్లి చూస్తే.. ఆయిల్ ప్యాకెట్లు దోచేసినట్లు గుర్తించారు. లారీ యజమాని అప్పారావు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీలో ఏకంగా రూ.28 లక్షల విలువైన నూనె ప్యాకెట్లు ఉన్నాయని చెబుతున్నారు. పోలీసులు లారీని వదిలేసి వెళ్లిపోయిన ప్రాంతం నుంచి సీసీ ఫుటేజ్ పరిశీలించే పనిలో ఉన్నారు.



# కొత్త ఎయిర్‌పోర్ట్.. సిద్ధమవుతున్న మాస్టర్ ప్లాన్..

**ఆదిలాబాద్:** విమానాశ్రయం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. భారత వాయుసేన, పౌర విమానయాన అవసరాల కోసం ఉమ్మడి ఎయిర్‌ఫీల్డ్‌గా దీనిని అభివృద్ధి చేయనున్నారు. 950 ఎకరాల్లో నిర్మించనున్న ఈ విమానాశ్రయంలో 320 ఎయిర్‌బస్ విమానాలు రాకపోకలు సాగించేందుకు రన్‌వేతో పాటు అత్యాధునిక వసతులు కల్పిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆదిలాబాద్ ప్రాంత ఆర్థికాభివృద్ధికి, పర్యాటక రంగానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటులో భాగంగా ఆదిలాబాద్‌లోనూ విమానాశ్రయం నిర్మించాలని డిసైడ్ అయిన సంగతి తెలిసిందే. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు ప్రస్తుతం వేగవంతమయ్యాయి. భారత వాయుసేన , పౌర విమానయాన రంగం అవసరాలను తీర్చే విధంగా జాయింట్ ఎయిర్ ఫీల్డ్‌తో ఈ విమానాశ్రయం అభివృద్ధి కానుంది. ఈ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం, భారత వాయుసేన, విమానాశ్రయాల ప్రాధికార సంస్థ మధ్య సమన్వయంతో ముందుకు సాగుతోంది.

ఈ విమానాశ్రయం నిర్మాణానికి మొత్తం 950 ఎకరాల భూమి అవసరమని ఇటీవల కేంద్ర రక్షణ శాఖ సమావేశంలో నిర్ణయించారు. ప్రస్తుతం ఏరోడ్రోమ్ పరిధిలో సుమారు 350 ఎకరాలు ఉండగా.. దానికి అదనంగా మరో 600 ఎకరాలు సేకరించాల్సి ఉంది. ఈ అదనపు భూమిని సేకరించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనుంది. ఈ విమానాశ్రయం ప్రయాణికుల విమానాలు, విమానాలు రెండింటికీ ఉపయోగపడే విధంగా జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌గా నిర్మించనున్నారు. 320 ఎయిర్‌బస్ విమానాలు రాకపోకలు సాగించే విధంగా రన్‌వేను నిర్మిస్తారు. రన్‌వేకు ఇరువైపులా టెర్మినల్ భవనాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. విమానాల పార్కింగ్ కోసం ప్రత్యేక వసతులు కల్పించనున్నారు.

ఈ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు, విమానాశ్రయ ప్రాధికార సంస్థ, భారత వాయుసేన నుంచి ఇద్దరేసి అధికారులతో జాయింట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ పనుల పురోగతిని పర్యవేక్షించి, నిర్ణయాలు తీసుకుంటుంది. ఐఏఎఫ్, పౌర విమానాలకు వేర్వేరుగా రెండు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్స్ కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. దీనివల్ల విమానాల రాకపోకల్లో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా నివారించవచ్చు. ఈ విమానాశ్రయంలో పగలు, రాత్రి కూడా విమానాలు నడిచేలా ఏర్పాట్లు చేయనున్నారు.

ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆదిలాబాద్, దాని చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు విమానయాన సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇది ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి, పర్యాటక రంగానికి ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఈ కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. త్వరలోనే మిగతా పనులు కూడా పట్టాలెక్కనున్నాయి.

# హైటెక్ సిటీ చెరువునే కబ్జా వారికి షాక్ ఇచ్చిన హైడ్రా..

**హైదరాబాద్:** హైటెక్ సిటీ అంటే ఎంత ప్రైమ్ ఏరియానో అందరికీ తెలిసిందే. అక్కడ ఫ్లాట్, ప్లాట్ కొనాలంటే.. కోట్లలో ఖర్చు పెట్టాల్సి వస్తుంది. అక్కడ అద్దెకు ఉండాలన్నా.. మిగతా ఏరియాల్లో కంటే కూడా డబులు, ట్రిబుల్ డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. అలాంటి ప్లేస్‌లో కబ్జాకారుల కన్ను పడింది. ఎక్కడ ఖాళీ స్థలం కనపడితే దానిని కబ్జా చేయాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా అక్కడ రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న చెరువును మాయం చేసే కుట్ర చేశారు.

నాలాలు, వరద కాలువల ఆక్రమణలపై హైడ్రా అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. హైటెక్ సిటీ సమీపంలోని భరత్‌నగర్ – ఖైతలాపూర్ మార్గంలో ఉన్న వరద కాలువను ఆక్రమించిన వాసవి కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై హైడ్రా ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతున్నారన్న స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.

**వరద కాలువ ఆక్రమణపై చర్యలు..**

హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న ముల్లకత్వ చెరువు, కాముని చెరువు, మైసమ్మ చెరువులను కలిపే వరద కాలువలో నిర్మాణ సంస్థ మట్టి పోసినట్లు విచారణలో తేలింది. 17 మీటర్ల వెడల్పుతో ఉండాల్సిన కాలువను, ఇరువైపులా 9 మీటర్ల బఫర్ జోన్‌ను వదిలిపెట్టకుండా అక్రమంగా ఆక్రమించుకున్నారని హైడ్రా అధికారులు గుర్తించారు. దీనిపై వెంటనే నిర్మాణ సంస్థపై కేసు పెట్టాలని కమిషనర్ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. హైడ్రా అధికారులు వెంటనే రంగంలోకి దిగి జేసీబీలు, టిప్పర్లతో నాలాలో పోసిన మట్టిని తొలగించారు. ఆ మట్టిని వాసవి నిర్మాణ సంస్థకు చెందిన స్థలంలోనే వేశారు. ఈ వ్యవహారంపై ఇరిగేషన్ అధికారులు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు వాసవి కన్‌స్ట్రక్షన్స్‌పై కేసు నమోదు చేశారు.

అంతేకాకుండా.. కాలువ మధ్యలో స్లాబ్ వేయడానికి ఉద్దేశించిన పిల్లర్లను కూడా తొలగించాల్సి ఉందని హైడ్రా అధికారులు తెలిపారు. ఖైతలాపూర్‌లోని వాసవి సరోవర్ నిర్మాణాల సమయంలోనే వరద కాలువకు సంబంధించిన నిబంధనలను పాటించాలని హైడ్రా హెచ్చరించినప్పటికీ.. ఆ సంస్థ నిబంధనలను పట్టించుకోలేదని అధికారులు గుర్తు చేశారు. ఇదిలా ఉండగా.. నిథమ్(నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్) ఆవరణలో ఉన్న చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. చెరువు అభివృద్ధికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించాలని కోరుతూ నిథమ్ డైరెక్టర్ ప్రొ. వెంకటరమణ ఆహ్వానం మేరకు హైడ్రా కమిషనర్ ఈ చెరువును సందర్శించారు.

# 10 ఏళ్ల తర్వాత గ్రీన్ సిగ్నల్..

**భద్రాద్రి కొత్తగూడెం:** ఒక గ్రామానికి అన్ని మౌలిక సదుపాయాలు సమకూరాలంటే.. సరైన రవాణా సౌకర్యం కలిగి ఉండాలి. కొన్ని గ్రామాలకు సరిగ్గా రోడ్డు సౌకర్యం కూడా ఉండదు.. అలాంటి గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉంటాయి. ఇలా రాష్ట్రంలో చాలా వరకు నేషనల్ హైవేలకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ప్రధాన నగరాలను కలుపుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేల నిర్మాణాలు కూడా చేపడుతున్నారు. అయితే కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల మధ్య కొత్తగా బైపాస్ నిర్మాణం చేపట్టేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల గుండా వెళ్లే జాతీయ రహదారుల దశ మారనుంది. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ ఈ ప్రాంతంలో కొత్త రహదారులు, బైపాస్‌లు, వంతెనల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించింది. మొత్తం 15 జాతీయ రహదారుల (ఎన్‌హెచ్) పనులను చేపట్టాలని నిర్ణయించగా.. దానిలో ఎన్‌హెచ్–30, 365, 563లను నాలుగు వరుసల రహదారులుగా విస్తరించనున్నారు. అంతేకాకుండా.. 10 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కొత్తగూడెం–పాల్వంచ బైపాస్ నిర్మాణానికి కూడా మోక్షం లభించింది. ఈ పనులన్నీ రాబోయే మూడేళ్లలో పూర్తి చేయాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

కొత్తగూడెం–పాల్వంచ బైపాస్ రోడ్డు నిర్మాణం పదేళ్లుగా నిలిచిపోయింది. ఎన్‌హెచ్–30లో భాగమైన ఈ రోడ్డు, రుద్రంపూర్–భద్రాచలం సెక్షన్‌లో నాలుగు వరుసల రహదారి నిర్మాణంతో పాటు పూర్తి కానుంది. 2008లో భారీ వాహనాలు, బొగ్గు లారీలు కొత్తగూడెం పట్టణం గుండా వెళ్లకుండా ప్రత్యామ్నాయ మార్గం కోసం ఈ బైపాస్ ఆలోచన మొదలైంది. రూ.33 కోట్లతో 2014లో పనులు ప్రారంభించినప్పటికీ.. మధ్యలోనే నిలిచిపోయాయి. పాల్వంచలోని నవభారత్ నుంచి కొత్తగూడెం గంగాహుస్సేన్ బస్తీ వరకు రోడ్డు నిర్మించిన తర్వాత పనులు ఆగిపోయాయి. కేంద్రం తాజా నిర్ణయంతో ఇప్పుడు ఈ బైపాస్ రోడ్డు నిర్మాణం తిరిగి ప్రారంభం కానుంది. ఇది కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల మధ్య ట్రాఫిక్ సమస్యను గణనీయంగా తగ్గిస్తుంది.

**రహదారుల అభివృద్ధి, ఆర్థిక ప్రయోజనాలు..**

కొత్త రహదారుల నిర్మాణం, ఉన్న వాటిని విస్తరించడం వల్ల భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ప్రజలకు, పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా.. నాలుగు వరుసల రహదారులు అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం తగ్గుతుంది. రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతుంది. బైపాస్‌లు పట్టణాల మధ్య ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనాల రాకపోకలను సులభతరం చేస్తాయి. బొగ్గు రవాణా చేసే భారీ వాహనాలు పట్టణాల్లోకి రాకుండా వెళ్లేందుకు వీలు కల్పించడం వల్ల వాయు కాలుష్యం తగ్గుతుంది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతాలకు మెరుగైన రహదారుల నెట్‌వర్క్ చాలా అవసరం. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే ఈ రెండు జిల్లాల ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుంది. ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు.. రవాణా సౌకర్యాలు కూడా పెరుగుతాయి. ఈ పనులు త్వరగా పూర్తయితే ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. అంతే కాకుండా.. చుట్టు పక్కల గ్రామాలు, తండా వాసుల నివాస గృహాలకు, సాగు భూముల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది.



# జీహెచ్‌ఎంసీ కీలక ప్రకటన..

**ఆగస్టు 15, 16 తేదీల్లో మాంసం దుకాణాలు బంద్**

**హైదరాబాద్:** నగర ప్రజలకు జీహెచ్‌ఎంసీ ముఖ్య ప్రకటన చేసింది. ఆగస్టు 15, 16 తేదీల్లో నగరంలోని మాంసం దుకాణాలు బంద్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, 16న శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఈ రెండు రోజులు నగరంలోని అన్ని మాంసం దుకాణాలు, పశువుల వధశాలలను మూసివేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆదేశించింది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు సహకరించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ కోరారు.



ఒకప్పుడు ఇంటికి చుట్టాలు వస్తేనో.. లేదంటే ఏదైనా పండగో పబ్బమో అయితేనే మాంసం వండేవారు. మరి ఇప్పుడు.. కాలం మారింది.. దీంతో పాటు జనాల ఆహారపు అలవాట్లు కూడా మారాయి. ప్రతి ఆదివారం నాన్ వెజ్ ఉండాల్సిందే. కొందరు వారానికి రెండు, మూడు సార్లు ముక్క తినాల్సిందే అంటారు. ఇక కొందరు నాన్ వెజ్ ప్రియులకు ప్రతి రోజు ముక్క ఉండాల్సిందే.. లేదంటే ముద్ద దిగదు. గ్రామాల్లోనే ఇప్పుడు రోజు నాన్ వెజ్ అమ్ముతున్నారు. ఇక సిటీల్లో అయితే కొదవే ఉండదు. అయితే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మాత్రం నగరాలు, పట్టణాలు అనే తేడా లేకుండా నాన్ వెజ్ దుకాణాలు బంద్ చేస్తారు. అలానే ఈనెల అనగా ఆగస్టులో కూడా రెండు రోజులు మాంసం దుకాణాలు మూసి వేయాలని జీహెచ్‌ఎంసీ ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 15, 16 తేదీల్లో నగరంలో మాంసం దుకాణాలు బంద్ . ఎందుకంటే..

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కీలక ప్రకటన చేశారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ఈ నెల అనగా ఆగస్టు 15, 16 తేదీల్లో మాంసం దుకాణాలు మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనగా నగరంలోని పశువుల వధ శాలలు, రిటైల్ బీఫ్ దుకాణాలను మూసివేయలని తెలిపారు. దీనికి సంబంధించి జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారిక ప్రకటన చేశారు.

మరి ఈ రెండు రోజులు మాంసం దుకాణాలు ఎందుకు బంద్ అంటే.. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం. సాధారణంగా మన దగ్గరే కాదు.. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్యం దినోత్సవం నాడు మాంసం దుకాణాలు బంద్ చేస్తారు. అలానే ఆగస్టు 16న శ్రీకృష్ణాష్టమి సందర్భంగా కూడా మాంసం దుకాణాలు బంద్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ప్రకటించారు. రెండు రోజుల జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని మాంసం దుకాణాల మూసివేయాలని.. అందుకు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ తెలిపారు. మాంసం దుకాణాల బందు అంశంలో మున్సిపల్ అధికారులకు సహకారం అందించేలా సంబంధిత శాఖ ఆఫీసర్స్‌ను ఆదేశించాలని.. జీహెచ్ ఎంసీ కమిషనర్.. రాచకొండ, సైబరాబాద్, హైదరాబాద్, సైబరాబాద్ పోలీసు కమిషనర్లను కూడా కోరారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

జీహెచ్‌ఎంసీ పరిధిలో మాత్రమే కాక రాష్ట్రంలోని అన్నీ పట్టణాల్లోనూ ఇదే తరహా ఆదేశాలు జారీ అయ్యాయి. అయితే ప్రతి జనవరి 26, ఆగష్టు 15, అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు బంద్ చేస్తారు. అలానే మద్యం దుకాణాలు కూడా మూతపడతాయి. ఈ మూడు రోజులు మాత్రమే కాక మరికొన్ని ప్రత్యేక రోజుల్లో కూడా దేశవ్యాప్తంగా మద్యం, మాంసం దుకాణాలు బంద్ చేస్తారు. మరీ ముఖ్యంగా ఎన్నికల వేళ తప్పకుండా మద్యం దుకాణాలు బంద్ చేస్తారు.

# ఇక అంబులెన్స్‌లు ఆగే పనిలేదు

**హైదరాబాద్:** భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. ఉదయం 7 గంటల ప్రాంతం నుంచి రాత్రి 9 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. సీఎం, మంత్రులు వంటి ప్రముఖులు వస్తుంటే.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను ఆపేసి.. వారికి దారి ఇస్తారు. అదే అంబులెన్స్‌లు వస్తే.. ట్రాఫిక్ వాళ్లు రూట్ క్లియర్ చేయరు.. జనాలు కూడా మాకేంటి.. మేం ముందుగా వెళ్లాలి అన్నట్లు అలానే ఉంటారు. మనం చేసే చిన్న ఆలస్యం.. అంబులెన్స్‌లో ఉన్న వారి ప్రాణాలకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. అయితే అంబులెన్స్‌లకు దారి ఇవ్వడం అనే అంశంపై చాలా మంది వాటికి ప్రత్యేకంగా రోడ్డు లేదా.. సైరన్ సౌండ్ విని.. అవి వెళ్లడానికి అనుమతిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతుంటారు. ఇక తాజాగా గ్రేటర్ అధికారులు కూడా ఇదే ఆలోచన అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.



గ్రీన్ చానల్, అంబులెన్స్ , అత్యవసర సేవలు అలానే ప్రముఖుల వాహనాల కోసం జీహెచ్‌ఎంసీ అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావడానికి కసరత్తు ప్రారంభించింది. ఈ వెహికల్స్ ప్రాధాన్య క్రమంలో మానవ ప్రమేయం లేకుండానే కూడళ్ల వద్ద నిలిచిపోకుండా.. ముందుకు సాగిపోయేలా సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. త్వరలో ప్రకటించనున్న టెండర్ నోటిఫికేషన్లో ఈ ప్రత్యేక సదుపాయం కల్పించాలని భావిస్తున్నారు.

హైదరాబాద్ పరిధిలోని సిగ్నళ్ల నిర్వహణ కాంట్రాక్టు గడువు సెప్టెంబరు 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సిగ్నళ్ల ఏర్పాటుతో పాటుగా ఉన్న వాటి నిర్వహణ కోసం త్వరలో టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని జీహెచ్‌ఎంసీ భావిస్తోంది. ఒక్కో సారి 25 చొప్పున 50 కొత్త సిగ్నళ్లను ఏర్పాటు చేయడమే కాక.. ఇప్పటికే ఉన్న 404 సిగ్నళ్ల నాలుగేళ్ల నిర్వహణకు రూ.70 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు పర్యవేక్షణ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటుకు సంబంధించి బుధవారం జీహెచ్‌ఎంసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14వ తేదీ వరకు ఆసక్తి ఉన్న సంస్థలు తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంటుంది.

నూతనంగా ప్రవేశపెట్టబోయే సిగ్నలింగ్ వ్యవస్థలో అంబులెన్స్‌లను, అత్యవసర సేవలందించే, ప్రముఖుల కాన్వాయ్‌లు వచ్చే సమయంలో గ్రీన్ సిగ్నల్ దానంతట అది పడేలా నూతన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని జీహెచ్‌ఎంసీ భావిస్తోంది. ఇందుకోసం ఆయా వాహనం/వాహనాల నంబర్లు, ఏ మార్గంలో వెళ్తాయన్నదానికి సంబంధించిన సమాచారాన్ని బయలుదేరడానికి ముందే ట్రాఫిక్ పోలీస్ అధికారులకు అందించాలి. అప్పుడు వారుఈ వివరాలను ఐసీసీసీకి పంపుతారు. సదరు వాహనాలు సిగ్నల్‌కి 25 మీటర్ల దూరంలో ఉన్నప్పుడే సెన్సార్ గుర్తించి.. అవి ముందుకు వెళ్లిపోయేలా గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. ఇందు కోసం ఐసీసీసీలో టెక్నికల్ సిబ్బంది ప్రోగ్రామింగ్ చేస్తారని ఓ అధికారి తెలిపారు.

# దసరా పండగకు ట్రైన్లలో ఊరెళ్లే ప్లాన్ చేస్తున్నారా..?

**తెలంగాణ:** వరుస పండుగలు వచ్చేస్తున్నాయి. దూర ప్రాంతాలకు వెళ్లే వారు ట్రైన్ టికెట్స్ బుక్ చేసే పనిలో పడ్డారు. ఇప్పటి నుంచే దసరా పండుగకు రిజర్వేషన్ చేయించుకుంటున్నారు. అయితే ఏ ట్రైన్లో చూసినా భారీగా వెయిటింగ్ లిస్ట్ దర్శనమిస్తోంది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవతున్నారు. అంతే కాకుండా.. కొన్ని ట్రైన్లలో రిగ్రెట్ స్టేటస్ కూడా కనిపిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి విజయవాడ, బెంగ ళూరు, విశాఖపట్నం వెళ్లే ట్రైన్లలో రిజర్వేషన్ కు అవకాశం లేకుండా పోయింది. అక్టోబర్ 2వ తేదీన విజయదశమి ఉండగా.. సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో ట్రైన్ జర్నీకి చాలామంది ప్లాన్ చేస్తున్నారు. ఈ సంవత్సరం అక్టోబర్ 2వ తేదీన దసరా ఉన్న నేపథ్యంలో.. చాలామంది సెప్టెంబర్ ఆఖరి వారంలో, ముఖ్యంగా సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో ప్రయా ణాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ మూడు రోజుల్లో రైళ్లలో రిజర్వేషన్లు పూర్తిగా నిండిపోయాయి. కొన్ని రైళ్లలో ఏకంగా వందల సంఖ్యలో వెయిటింగ్ లిస్ట్ కనిపిస్తుండగా.. మరికొన్ని రైళ్లలో రిగ్రెట్ స్టేటస్ కనిపిస్తోంది. ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తోంది.



**ప్రధాన రూట్లలో వెయిటింగ్ లిస్టు..**

ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరు, భువనేశ్వర్ వంటి ప్రధాన నగరాలకు వెళ్లే రైళ్లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంది. ముఖ్యంగా.. ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, కోణార్క్ ఎక్స్‌ప్రెస్, విశాఖ ఎక్స్‌ప్రెస్, నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్, శబరి ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్లలో టికెట్లు దొరకడం చాలా కష్టంగా మారింది. టికెట్లు దొరకని వారు తమ ప్రయాణ తేదీలను లేదా రైళ్లను మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లు, రైల్వేపై ఒత్తిడి..**

దసరా పండుగకు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు వస్తాయి. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు తమ కుటుంబాలతో కలిసి సొంతూళ్లకు వెళ్లడానికి సిద్ధమవుతారు. రైలు టికెట్లు దొరకని ప్రయాణికులు బస్సులను ఆశ్రయిస్తారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉన్నందున, ఆర్టీసీ బస్సులలో కూడా రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. ప్రయాణికుల సౌలభ్యం కోసం గతంలో దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడిపింది. ఈసారి కూడా రద్దీని దృష్టిలో ఉంచుకొని మరిన్ని ప్రత్యేక రైళ్లను నడపాలని ప్రయాణికులు రైల్వే అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.


# లైసెన్స్ రెన్యూవల్‌లో కొత్త రూల్.. మరోసారి డ్రైవింగ్ టెస్ట్


**55 ఏళ్లు..ఆపై వయస్సు వారికి.. డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేయాలంటే.. వారికి మళ్లీ కచ్చితంగా డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించాలటూ కేంద్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదన చేసింది. దీన్ని అన్ని రాష్ట్రాలకు పంపింది. 55 ఏళ్లు.. ఆపై వయసు నిండిన వారికి లైసెన్స్ రెన్యూవల్ సమయంలో డ్రైవింగ్ టెస్ట్‌తో పాటుగా మెడికల్ రిపోర్ట్ కచ్చితంగా దరఖాస్తుతో పాటుగా జత చేయాల్సి ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. దీనిపై అన్ని రాష్ట్రాలు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరింది.**

**తెలంగాణ:** డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కొత్త రూల్స్ తీసుకురానుంది. 55 ఏళ్ల పైబడిన వారు లైసెన్స్ రెన్యూవల్ చేయించుకోవాలంటే డ్రైవింగ్ టెస్ట్ తప్పనిసరిగా పాస్ కావాలి. అంతేకాదు, మెడికల్ సర్టిఫికెట్ కూడా సమర్పించాల్సి ఉంటుంది. గతంలో సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే సరిపోతుండే. కానీ ఇకపై అలా కుదరదని కేంద్రం తేల్చి చెప్పింది. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసమే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త రూల్స్ త్వరలోనే అమల్లోకి రానున్నాయి. రాష్ట్రంలో కూడా వీటిని అమలు చేస్తారు.

వ్యక్తిగతంగా, వృత్తిపరంగా వాహనాలు నడిపే వారందరికి కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాల్సిందే. అయితే దీన్ని తరచుగా రెన్యూవల్ చేయిస్తూ ఉండాలి. ఈక్రమంలో లైసెన్స్ రెన్యూవల్‌కి సంబంధించి కొత్త రూల్ అమల్లోకి రానుంది. దీని ప్రకారం వారి లైసెన్స్ రెన్యూవల్ చేయాలంటే ఇంతకు ముందులా సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే సరిపోదు.. ఇప్పుడు వారికి మరోసారిడ్రైవింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. దీంతో పాటు మెడికల్ సర్టిఫికెట్ కూడా అడుగుతారు.

లైసెన్స్ రెన్యూవల్‌కి సంబంధించి 55 ఏళ్లు దాటిన వారికి కేంద్రం కొత్త రూల్స్ అమలు చేయబోతుంది. 55 ఏళ్లు..ఆపై వయస్సు వారికి.. ఇక మీదట డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేయాలంటే.. వారికి మళ్లీ కచ్చితంగా డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించాలటూ కేంద్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదన చేసింది. దీన్ని అన్ని రాష్ట్రాలకు పంపింది. 55 ఏళు.. ఆపై వయసు నిండిన వారికి లైసెన్స్ రెన్యూవల్ సమయంలో డ్రైవింగ్ టెస్ట్‌తో పాటుగా మెడికల్ రిపోర్ట్ కచ్చితంగా దరఖాస్తుతో పాటుగా జత చేయాల్సి ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. దీనిపై అన్ని రాష్ట్రాలు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరింది. ప్రస్తుత విధానంలో అయితే 55 ఏళ్లు.. ఆపై వయసు వారికి డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేయాలంటే.. వారు కేవలం సెల్ఫ్ డిక్లరేషన్ సమర్పిస్తే సరిపోతుండేది. ఇలా ఇచ్చిన వారి డ్రైవింగ్ లైసెన్స్‌ని మరో 5 సంవత్సరాల పాటు రెన్యూవల్ చేసేవారు. అయితే కేంద్రం ప్రభుత్వం చేసిన నూతన ప్రతిపాదనల వల్ల ఇకపై 55 ఏళు.. ఆపై వయసు వారికి డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేయాలంటే కచ్చితంగా వారికి మరోసారి డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించాల్సి ఉంటుంది. రాష్ట్ర రవాణా శాఖ అధికారులు ఈ కొత్త నిబంధన అమలు సాధ్యాసాధ్యాలపై దృష్టి సారించారు. ప్రస్తుతం ట్రాన్స్‌పోర్టు అధికారులు దీని అమలుపై కసరత్తు చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య భారీగా పెరిగింది. నిత్యం ఏదో చోట ప్రమాదం చోటు చేసుకోవడంతో.. జాతీయ, రాష్ట్ర రహదారులు నిత్యం రక్తమోడుతూనే ఉన్నాయి. వీటి నియంత్రణ కోసం కేంద్రం కొన్ని కఠిన నియమాలు అమలు చేసేందుకు రెడీ అవుతోంది.. అందులో భాగంగానే అన్ని రాష్ట్రాల రవాణా శాఖ అధికారులను కూడా ఈ విషయంలో అప్రమత్తం చేసింది. త్వరలోనే ఇది అమల్లోకి రానుందని అధికారులు తెలిపారు.





# వామ్మో రన్ టైమ్ అంతా...

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ది రాజా సాబ్ టాకీ పార్ట్ షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పాటల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉంది. తాజాగా నిర్మాత విశ్వప్రసాద్ ఈ సినిమా రన్‌టైమ్ పై స్పందించారు. మొత్తం నాలుగున్నర గంటల ఫుటేజ్ రెడీ అయిందని, ఎడిటింగ్ తర్వాత సినిమా 2 గంటల 45 నిమిషాలు లేదా 3 గంటల రన్‌టైమ్‌లోకి కుదించబడుతుందని తెలిపారు. ఫ్యాన్స్ కోరుకునే మాస్, కామెడీ, పాటలు, విజువల్స్ అన్నీ ఉండబోతున్నాయని చెప్పారు. అలాగే రాజాసాబ్ 2 కూడా కచ్చితంగా ఉంటుందన్నారు.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న రొమాంటిక్ హారర్ మూవీ ‘ ది రాజా సాబ్ ’. ఇందులో ప్రభాస్ రెండు విభిన్న లుక్స్ కనిపించనుండగా.. బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధికుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్ సినిమాపై అంచనాల్ని భారీగా పెంచేసింది. అందులో డార్లింగ్ కామెడీ టైమింగ్ చూసి వింటేజ్ ప్రభాస్‌ని గుర్తుకుతెచ్చాడని ఫ్యాన్స్ సంబరపడిపోయారు. ప్రస్తుతం టాకీ పార్ట్ షూటింగ్ పూర్తికాగా.. సాంగ్స్ షూటింగ్ వర్క్ మిగిలి ఉంది. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి సంబంధించిన ఎన్నో విశేషాలను తాజా ఇంటర్వ్యూలో విశ్వప్రసాద్ షేర్ చేసుకున్నారు. ‘ది రాజా సాబ్’ రిలీజ్‌పై వస్తోన్న ఊహాగానాలు, రన్ టైమ్, సీక్వెల్ గురించి స్పందించారు. “ది రాజా సాబ్’ షూటింగ్ అక్టోబర్‌కి కంప్లీట్ అవుతుంది. మొత్తం సినిమా ఫుటేజీ నాలుగున్నర గంటలు వస్తుంది. దాన్ని ఎడిట్ చేసి 3 గంటలు లేదా 2.45 గంటలకు కుదించేలా ప్లాన్ చేస్తాం. ప్రభాస్ నుంచి ప్రేక్షకులు ఏం కోరుకుంటారో అన్నీ ఇందులో ఉంటాయి. కామెడీ, రొమాన్స్, సెంటిమెంట్, యాక్షన్, మాస్ ఎలిమెంట్స్, స్టోరీ, విజువల్ గ్రాండియర్.. ఇలా అన్నీ ఉంటాయి. ప్రభాస్ కెరీర్లో ఇది బెస్ట్ మూవీస్‌లో ఒకటిగా నిలుస్తుందని కచ్చితంగా చెప్పగలను. ‘ది రాజా సాబ్’కి సీక్వెల్ కూడా ఉంటుంది. కానీ ఆ కథ దీనితో కంటిన్యూటీ ఉండదు. అది పూర్తిగా వేరే కథ’ అని చెప్పుకొచ్చారు విశ్వప్రసాద్.

‘ది రాజా సాబ్’ చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్ 5న రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఇంకా షూటింగ్ పూర్తికాకపోవడం, వీఎఫ్ఎక్స్ వర్క్‌కి చాలా టైమ్ పట్టే ఛాన్స్ ఉండటంతో విడుదల వాయిదా పడేలా ఉందంటూ వార్తలొస్తున్నాయి. దీనిపై తాజా ఇంటర్వ్యూలో విశ్వప్రసాద్ క్లారిటీ ఇచ్చారు. “ది రాజా సాబ్’ చిత్రాన్ని తెలుగు బయ్యర్లు సంక్రాంతి సందర్భంగా వచ్చే ఏడాది జనవరి 9న రిలీజ్ చేయమని అడుగుంటే, హిందీ బయ్యర్లు మాత్రం డిసెంబర్ 5నే విడుదల చేయాలని కోరుతున్నారు. మరోవైపు ప్రభాస్ ఫ్యాన్స్ కూడా సంక్రాంతికి రిలీజ్ చేస్తేనే బాగుంటుందని రిక్వెస్ట్ చేస్తున్నారు. ప్రస్తుతానికి అయితే మేం డిసెంబర్ 5 లేదా 6వ తేదీన రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నాం. ఇప్పటికే చాలా సినిమాలు సంక్రాంతికి కర్చీఫ్ వేసుకుని ఉన్నాయి. ప్రభాస్ సినిమా వస్తోందంటే కొన్ని చిత్రాలు వెనక్కి వెళ్లకతప్పదు’ అన్నారు విశ్వప్రసాద్.



# నేను చేసిన మంచే కాపాడుతుంది..

ఫీనిక్స్ ఫౌండేషన్ నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి, హీరో తేజ సజ్జా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి రక్తదానం ప్రాధాన్యతపై మాట్లాడుతూ, తన బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు స్ఫూర్తినిచ్చిన జర్నలిస్ట్ కథను గుర్తు చేసుకున్నారు. తేజ సజ్జా రక్తదానం చేయడం పట్ల ప్రత్యేకంగా అభినందించారు. ఒకసారి తన బ్లడ్ బ్యాంక్ సేవల ద్వారా ఓ మహిళ కుమారుడు బతికాడని తెలుసుకొని తాను భావోద్వేగానికి లోనయ్యానని చెప్పారు. సోషల్ మీడియాలో విమర్శలపై స్పందించకపోవడం వెనుక తన మంచితనమే సమాధానమని స్పష్టం చేశారు.

తెలుగు సినీ ఇండస్ట్రీలో మెగాస్టార్ చిరంజీవి అంటే ఓ చరిత్ర. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి ఇప్పుడు ఇండస్ట్రీనే శాసించే స్థాయికి చేరారు. తనను అభిమానులు ఎంతగా ఆరాధిస్తారో... ఆయన కూడా అభిమానులకు అంతే ప్రాధాన్యత ఇస్తారు. అందుకే దేశంలో అత్యధిక అభిమాన సంఘాలున్న హీరోగా గుర్తింపు పొందారు. తనను ఇంత వాడిని చేసిన సమాజానికి ఏదైనా చేయాలన్న సంకల్పంతో బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్‌లు ఏర్పాటు చేశారు. కరోనా టైమ్‌లో ఆక్సిజన్ సిలిండర్లు ఉచితంగా అందించి కొన్ని వేల మంది ప్రాణాలు కాపాడారు. ఇండస్ట్రీలో ఎవరికి ఏ సమస్య వచ్చిన ఇప్పుడు చిరంజీవే పెద్దగా మారి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అలాంటి వ్యక్తిపైనా పడి ఏడ్చే వాళ్లు చాలామంది ఉంటారు. చిరంజీవి వ్యక్తిత్వం గురించి, ఆయన ఫ్యామిలీ గురించి మీడియాలోనూ, సోషల్‌మీడియాలోనూ కొందరు విమర్శలు చేస్తుంటారు. తనను ఎవరేమన్నా పట్టించుకోకుండా తన పనేదో తాను చూసుకుంటూ ఉండటమే ఆయన ప్రత్యేకత.

ఫీనిక్స్ ఫౌండేషన్ సహకారంతో బుధవారం జరిగిన రక్తదాన కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి, యువ హీరో తేజ సజ్జా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ తను చేస్తోన్న మంచి గురించి, తనపై విమర్శలు చేసే వారి గురించి భావోద్వేగంగా మాట్లాడారు. ‘కొంతకాలం క్రితం ఓ రాజకీయ నాయకుడు నా గురించి అవాకులు చెవాకులు మాట్లాడాడు. ఆ తర్వాత ఆయన వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించడానికి వెళ్లగా అక్కడ ఓ మహిళ ఆయన్ని నిలదీసింది. చిరంజీవిని అన్ని మాటలు ఎందుకన్నావ్ అంటూ అందరి ముందు ఆ నాయకుడిని కడిగి పారేసింది. దీంతో కొందరు జర్నలిస్టుల ద్వారా ఆమె గురించి తెలుసుకునేందుకు ప్రయత్నించా. నువ్వు చిరంజీవి అభిమానివా అని వాళ్లు అడిగితే నేను ఆయన వ్యక్తిత్వానికి అభిమానిని అని ఆమె చెప్పినప్పుడు నా మనసు చలించిపోయింది. చిరంజీవి వల్లే తన బిడ్డ ప్రాణాలు దక్కాయని ఆమె చెప్పడంతో భావోద్వేగానికి గురయ్యా. మిమ్మల్ని చాలామంది సోషల్‌మీడియాలో ట్రోల్ చేస్తుంటారు కదా మీకేమీ అనిపించదా అని సన్నిహితులు నన్ను అడుగుతుంటారు. నేను చేసిన మంచి, నేను పొందుతోన్న అభిమానం, ప్రేమే నాకు రక్షణ కవచాలు. నేను తిరిగి మాట్లాడక్కర్లేదు. నేను చేసిన మంచే మాట్లాడుతుందని చెబుతుంటా. ఆ ఘటన తర్వాత ఆ రాజకీయ నాయకుడు మళ్లీ నా గురించి ఎక్కడా మాట్లాడలేదు. ఆయనకు తెలియకపోయినా ఇంట్లో భార్య అయినా ఇదేం పని అని మందలించే ఉంటుంది. అందుకే నేను దేనికీ స్పందించను’ అని భావోద్వేగానికి గురయ్యారు చిరంజీవి.

# డేవిడ్ రెడ్డిగా మంచువారబ్బాయి




మంచు మనోజ్ హీరోగా ఇండస్ట్రీలో 21 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేక్షకులకు థ్యాంక్స్ చెబుతూ తన 21వ సినిమాను అధికారికముగా ప్రకటించారు. పనిలో పనిగా టైటిల్ పోస్టర్ ను కూడా లాంచ్ చేశారు. ఇది 1897–1922 మధ్య కాలంలో జరిగిన కథతో తెరకెక్కే హిస్టారికల్ యాక్షన్ డ్రామా అని తెలిపారు. ‘భైరవం’ సినిమాతో విలన్ గా రీఎంట్రీ ఇచ్చిన మంచు మనోజ్.. ఇప్పుడు మళ్లీ హీరోగా ప్రయత్నాలు చేస్తున్నారు. మరి ఈ సినిమాతో మంచు వారబ్బాయి ఎలాంటి ఫలితాన్ని అందుకుంటారో చూడాలి. సీనియర్ నటుడు మంచు మెహన్ బాబు తనయుడిగా బాలనటుడిగా తెరంగేట్రం చేశాడు మంచు మనోజ్. పదేళ్ల వయసులో ‘మేజర్ చంద్రకాంత్’ (1993) సినిమాలో నటించాడు. ఆ తర్వాత మరికొన్ని చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన మనోజ్.. ‘దొంగ దొంగది’ అనే చిత్రంతో హీరోగా పరిచయమయ్యారు. 2004 ఆగస్టు 6న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర విజయం సాధించింది. ఈ మూవీ వచ్చి నేటితో సరిగ్గా 21 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా మనోజ్ తన కొత్త చిత్రాన్ని ప్రకటించారు.

రాకింగ్ స్టార్ మంచు మనోజ్ హీరోగా 21 ఏళ్ల కెరీర్ పూర్తి చేసుకున్న నేపథ్యంలో తన 21వ చిత్రాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాకి ‘డేవిడ్ రెడ్డి’ అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు తెలిపారు. 1897 – 1922 మధ్య కాలంలో జరిగిన కథతో ఈ చిత్రం రూపొందనుందని, హనుమ రెడ్డి యక్కంటి దర్శకత్వం వహిస్తారని వెల్లడించారు. ఇన్నేళ్లుగా తనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న ప్రేక్షకులు ధన్యవాదాలు తెలుపుతూ పోస్ట్ పెట్టారు. “కృతజ్ఞతతో నిండిన హృదయంతో సినీ రంగంలో నా ప్రయాణానికి నేటితో 21 సంవత్సరాలు. నేను ఇష్టపడే సినీ రంగంలో ఇప్పటికీ ఉన్నందుకు నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నాను. అదే ప్రేమ, ఆశతో నా 21వ చిత్రంగా ‘డేవిడ్ రెడ్డి’ రూపొందనుందనే విషయాన్ని పంచుకుం టున్నాను. ఇది 1897 – 1922 మధ్య జరిగిన ఒక ముడి, ఇంటెన్స్, హై–ఆక్టేన్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా. దీనిని విజనరీ హనుమ రెడ్డి యక్కంటి జీవం పోస్తున్నారు. వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. ఇన్ని సంవత్సరాలు నా వెంట నిలిచినందుకు ధన్యవాదాలు. రాబోయే మూవీ కోసం ఎంతో ఉత్సాహంగా ఉన్నాను” అని మనోజ్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా టైటిల్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు.

మనిషి ముఖ చిత్రాన్ని తలపించేలా డిజైన్ చేసిన ‘డేవిడ్ రెడ్డి’ టైటిల్ పోస్టర్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. ‘’మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించి, ఢిల్లీలో పెరిగి, ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడిస్తున్నాడు. తిరుగుబాటు మొదలైంది” అని టైటిల్ పోస్టర్ లో పేర్కొన్నారు. చూస్తుంటే మంచు మనోజ్ ఏదో పెద్ద కథనే భుజానికి ఎత్తుకున్నట్లు అర్థమవుతోంది. ‘భైరవం’ చిత్రంతో విలన్ గా రీఎంట్రీ ఇచ్చిన మంచు వారబ్బాయికి ఈసారి హీరోగా ఎలాంటి సక్సెస్ దక్కుతుందో వేచి చూడాలి.

# ఈడీ విచారణకు హాజరు



నిషేధిత బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ప్రముఖ నటుడు విజయ్ దేవరకొండ ఈడీ విచారణకు హాజరయ్యారు. ఈ యాప్‌లకు ప్రచారం చేసిన నేపథ్యంలో ఆయన్ని ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. బెట్టింగ్ యాప్‌ల నుంచి అందుకున్న పారితోషికాలు, కమీషన్లపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఇదే కేసులో ఇప్పటికే నటుడు ప్రకాశ్ రాజ్‌ను విచారించిన ఈడీ, రానా దగ్గుబాటి (11వ తేదీకి), మంచు లక్ష్మీ (13వ తేదీకి) విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసింది. టాలీవుడ్‌లో పలువురు ప్రముఖులు ఈ కేసులో దర్యాప్తులో ఉండటం కలకలం రేపుతోంది.

బెట్టింగ్ యాప్ కేసులో విచారణ నిమిత్తం హీరో విజయ్ దేవరకొండ ఈరోజు (ఆగస్టు 6) ఈడీ అధికారుల ఎదుట హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది ఆత్మహత్యలకు కారణమైన బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తోన్న 29 మంది సెలబ్రెటీలపై గతంలో తెలంగాణ పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిలో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, నిధి అగర్వాల్, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి, నయన పావని, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, విష్ణు ప్రియ, రీతూ చౌదరి. యాంకర్ శ్యామల, వర్షిణి, శోభాశెట్టి, అమృత చౌదరి, నేహ పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, హర్షసాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, సుప్రీత ఉన్నారు. వీరం దరికీ బెట్టింగ్ యాప్స్ కంపెనీల నుంచి భారీ మొత్తంలో చెల్లింపులు జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వీరితో ఆయా కంపెనీలు చేసుకున్న అగ్రిమెంట్లు, వారి బ్యాంక్ ఖాతాల్లోకి డిపాజిట్ అయిన నగదు వివరాలను సేకరించారు. అయితే ఈ వ్యవహారంతో మనీ లాండరింగ్ జరిగి ఉండొచ్చన్న అనుమానంతో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా రంగంలోకి దిగింది. ఆయా సెలబ్రెటీలపై కేసు నమోదు చేసి విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసులు పంపింది. ఇదే కేసుకు సంబంధించి విలక్షణ నటుడు ప్రకాశ్‌రాజ్ జులై 31న ఈడీ విచారణకు హాజరయ్యారు. విజయ్ దేవరకొండకి కూడా గతంలోనే ఈడీ నోటీసులు జారీచేయగా షూటింగ్ వల్ల రాలేకపోతున్నానని లేఖ పంపించారు. దీంతో ఆగస్టు 6న తప్పకుండా రావాలని ఈడీ మరో నోటీస్ పంపించింది. ఈ నేపథ్యంలోనే తన బ్యాంక్ స్టేట్‌మెంట్లతో సహా ఈడీ విచారణకు హాజరయ్యారు.

# ‘వార్ 2’పై ఓపెన్ అయిన ఎన్టీఆర్



సినీ ప్రేక్షకులు ఇప్పుడంతా ఆసక్తిగా ఎదురుచూస్తోన్న మూవీ ‘ వార్ 2 ’. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తోన్న ఈ మల్టీస్టారర్ మూవీలో హృతిక్ రోషన్ , జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్నారు. కియారా అద్వాణీ హీరోయిన్. ఆయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లో ఈ నెల 14న ఈ చిత్రం రిలీజ్ కాబోతుంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇందులో ప్రతినాయకుడిగా నటిస్తుండటం విశేషం. ఆ క్రేజ్ దృష్ట్యా తెలుగు థియేట్రికల్ రైట్స్‌ని రూ.80 కోట్లకు కొనుగోలు చేశారు సూర్యదేవర నాగవంశీ. ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ఆయనే రిలీజ్ చేస్తున్నారు. ఓ డబ్బింగ్ చిత్రానికి అంత మొత్తం పెట్టడం అన్నది ఓ రికార్డుగా చెప్పొచ్చు. అయితే ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ మూవీ కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. సినిమా ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎన్టీఆర్ ఫ్యాన్స్ కళ్లుకాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.

రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో ‘వార్ 2’ యూనిట్ ప్రమోషన్ల జోరు పెంచింది. ఈ నేపథ్యంలోనే ప్రముఖ మ్యాగజైన్ ఎస్క్వైర్ ఇండియాకి ఎన్టీఆర్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన చెప్పిన విశేషాలు తెగ వైరల్ అవుతున్నాయి. ‘సినిమా రంగానికి సంబంధించి సౌత్, నార్త్ అన్న తేడా లేదు. ఇది ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ. ‘ప్రేక్షకులకి నచ్చేలా సినిమా తీయగలిగితే భాష అనేది అడ్డంకి కాదు. హిట్ అవ్వడాని ప్రత్యేక ఫార్ములా అవసరం లేదు’ అని రాజమౌళి ఓ సందర్భంలో చెప్పారు. బలమైన స్క్రిప్ట్, కథ ఉండటం వల్లే నేను ‘వార్ 2’ చేయడానికి అంగీకరించాను. హృతిక్ రోషన్‌తో కలిసి పనిచేయడం ఎంతో సంతోషంగా, ఉత్సాహంగా ఉంది. నేను జీవితంలో ఏదీ ప్లాన్ చేసుకోను. వచ్చిన అవకాశాలను నిజాయతీగా వినియోగించుకుంటూ ముందుకు వెళ్లడమే నా విజయ రహస్యం’ అని చెప్పుకొచ్చారు జూనియర్ ఎన్టీఆర్.

# ‘ఖైదీ 2’ అప్‌డేట్ ఇచ్చిన లోకేష్ కనగరాజ్..

లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన ‘ఖైదీ’ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా ‘ఖైదీ 2’పై స్పందించిన లోకేష్, స్క్రిప్ట్ ఇప్పటికే రెడీ అయిందని వెల్లడించాడు. దాదాపు 30–35 పేజీల స్ట్రాంగ్ స్క్రీన్‌ప్లే రెడీగా ఉందనీ, కథపై తాను ఎగ్జైటెడ్‌గా ఉన్నానని చెప్పాడు. ప్రస్తుతం ‘కూలీ’ పూర్తైన తర్వాతే ‘ఖైదీ 2’ షూటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈసారి ఖైదీ రిటర్న్ మరింత మాస్, మరింత ఎమోషనల్‌గా ఉంటుందని హింట్ ఇచ్చాడు. మొదటి పార్ట్‌లో యాక్షన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఢిల్లీ పాత్ర, ఈసారి మరింత బలంగా తిరిగి వస్తుందన్న ఆసక్తి పెరిగింది. కోలీవుడ్‌లో ఇప్పుడు మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్‌గా మారిపోయాడు లోకేష్ కనగరాజ్ . ఆయనతో సినిమాలు తీసేందుకు స్టార్ హీరోలు క్యూ కడుతున్నారు. మాస్టర్, ఖైదీ, విక్రమ్, లియో... చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేష్.. తాజాగా సూపర్‌స్టార్ రజినీకాంత్‌తో ‘కూలీ’ చిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే. సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ మూవీలో అక్కినేని నాగార్జున శ్రుతిహాసన్, ఉపేంద్ర, అమీర్‌ఖాన్, సత్యరాజ్ కీలకపాత్రల్లో నటించారు. ఆగస్టు 14న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. లోకేష్ సినిమాల్లో ప్రత్యేకంగా ఉండే సినిమాటిక్ యూనివర్స్. ఒక సినిమాలో కనిపించిన పాత్ర మరో సినిమాలో ఎంట్రీ ఇవ్వడమే దీని ప్రత్యేకత. సౌత్‌లో ఈ సంప్రదాయానికి బీజం వేసింది లోకేషే. ‘కూలీ’ తర్వాత లోకేష్ కనగరాజ్ కార్తితో ‘ ఖైదీ 2 ’ తీయనున్నాడు. గతంలో వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన ‘ఖైదీ’ మూవీ ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఈ మూవీకి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. దీంతో ఈ చిత్రానికి సీక్వెల్ ఎప్పుడొస్తుందా అని అందరూఎదురుచూస్తున్నారు. సీక్వెల్‌లో కార్తి పాత్ర ఎలా ఉండబోతుంది, సినిమాటిక్ యూనివర్స్ కింద ఇందులో ఏ పాత్రలు ఎంట్రీ ఇవ్వనున్నాయన్నది ఆసక్తికరంగా మారింది. తాజాగా ఈ చిత్రం గురించి లోకేష్ కనగరాజ్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. “ఖైదీ 2’ స్క్రిప్ట్ రాయడం ఇప్పటికే పూర్తయింది. 30–35 పేజీల స్క్రీన్‌ప్లే రెడీగా ఉంది. స్టోరీ చాలా బాగా వచ్చింది. ఎప్పుడెప్పుడు సెట్స్ మీదికి వెళ్తుందా అని నేను కూడా ఎగ్జైటింగ్‌గా ఉన్నాను. ఈసారికి ఖైదీ రిటర్న్ మరింత మాస్‌గా, ఎమోషనల్‌గా ఉండబోతోంది’ అని చెప్పుకొచ్చాడు లోకేష్ కనగరాజ్. ‘ఖైదీ’ మూవీలో కార్తి పోషించిన ఢిల్లీ పాత్రని ప్రేక్షకులు అంత త్వరగా మరిచిపోరు. అతడి యాక్టింగ్, యాక్షన్ సీక్వెన్స్, బీజీఎం నెక్ట్స్ లెవల్‌లో ఉంటాయి. తమిళంలోనే కాదు తెలుగులోనూ ఈ చిత్రం హిట్ అయింది. ఇప్పుడు ‘ఖైదీ 2’పై లోకేష్ చేసిన కామెంట్స్ ఆ మూవీపై అప్పుడు హైప్ క్రియేట్ చేస్తోంది

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer’s, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,